# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక


ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 62 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 29-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





ఉక్కు నగరం నుంచి డేటా సిటీగా విశాఖ.. చరిత్ర సృష్టిస్తున్నాం



కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయి

## ఒకసారి చేతులు కలిపితే పూర్తి బాధ్యత మాదే




- దేశ డిజిటల్ ప్రయాణంలో ఇది కొత్త అధ్యాయం అన్న మంత్రి లోకేశ్
- 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏఐ హబ్.. 2 లక్షల ఉద్యోగాల అంచనా
- 2047 నాటికి విశాఖను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం
- పదేళ్లలోనే విశాఖలో హైదరాబాద్ స్థాయి అభివృద్ధి సాధిస్తామని ధీమా

విశాఖపట్నం కేంద్రంగా భారతదేశ డిజిటల్ ప్రగతిలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామని, ఇది - మిగతా 2 లో

## ఎక్కడా లేని ఇంధన కొరత ఏపీలోనే ఎందుకొచ్చింది?



- ఇంధన సంక్షోభంపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన వైఎస్ షర్మిల
- రూ.500 డీజిల్ కోసం ఆక్వా రైతు పడిన ఆవేదనను ప్రస్తావించిన వైనం
- ఇది రైతును రక్షించే ప్రభుత్వమా, భక్షించే ప్రభుత్వమా అని ప్రశ్న
- మోదీకి తొత్తుగా ఉంటూ చంద్రబాబు బీజేపీ భజన చేస్తున్నారని విమర్శ
- వదంతులు నమ్మొద్దని చెప్పడం కాదు.. కళ్లు తెరవాలని చంద్రబాబుకు హితవు

రాష్ట్రంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఏర్పడిందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై - మిగతా 2 లో

# విశాఖ ఇకపై 'ఏఐ పట్నం'

- చంద్రబాబుకు కేంద్రం హ్యాట్సాఫ్: అశ్వినీ వైష్ణవ్ ప్రసంగంలోని హైలైట్స్
- విశాఖపట్నంలో 'గూగుల్ ఏఐ డేటా హబ్'కు శంకుస్థాపన
- డేటా సెంటర్ ను ప్రధాని త్వరలోనే ప్రారంభిస్తారన్న వైష్ణవ్
- జూన్ 1న రైల్వే జోన్ ను అధికారికంగా ప్రారంభిస్తామని వెల్లడి




విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'గూగుల్ ఏఐ డేటా హబ్'కు శంకుస్థాపన జరిగింది. ఈ డేటా హబ్ తో టెక్ రంగంలో ఏపీ రూపురేఖలు మారిపోనున్నాయి. శంకుస్థాపన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఐటీ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. ఈ సందర్భంగా కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని చాటిచెప్పింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, యువనేత లోకేశ్ కార్యదక్షత కలగలిసి విశాఖను ప్రపంచ ఐటీ పటంలో అగ్రస్థానంలో నిలపబోతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రశంసించారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన వేదికగా ఆయన పలు

## ఆ వాహనాలకు భవిష్యత్తు లేదు: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



- శిలాజ ఇంధన ఆధారిత రవాణా నుంచి బయటకు రావాలన్న గడ్కరీ
- సీఎన్జీ, ఎలక్ట్రిక్ తదితర వాహనాల వైపు మళ్లాలని సూచన
- ప్రజలు చౌక వాహనం కంటే సురక్షిత వాహనానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్న గడ్కరీ

డీజిల్, పెట్రోల్ వాహనాలకు భవిష్యత్తు లేదని, శిలాజ ఇంధన ఆధారిత రవాణా నుంచి త్వరగా బయటపడాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మంగళవారం జరిగిన - మిగతా 2 లో

## మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు


# శాయశక్తులా ప్రయత్నిస్తా

- ప్రతిపక్షాల నీచ రాజకీయాల వల్లే అమలు ఆగిపోయిందన్న మోదీ
- రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ- వారణాసి
- పుణె, అయోధ్య-ముంబయి మార్గాల్లో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు




మహిళా రిజర్వేషన్ల బిల్లుపై కీలక వ్యాఖ్యలు చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. మహిళలకు రిజర్వేషన్ కల్పించే హక్కు అమలు చేసేందుకు తాను సర్వశక్తులూ ఒడ్డుతానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా మహిళా రిజర్వేషన్ అమలు చేయడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారు.

## ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్న రాజ్‌నాథ్ సింగ్



- ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవాలి
- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు తగిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక
- పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని వ్యాఖ్య

ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) వెనుకాడకూడదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ - మిగతా 2 లో

## మా ఫోన్లు హ్యాక్ చేస్తున్నారు

రిటైరైనా వదిలిపెట్టం: ఐపీఎస్ అధికారులకు హరీశ్ రావు వార్నింగ్



- బీఆర్ఎస్ నేతల ఫోన్లు, ఇంటి ముందు కెమెరాలను హ్యాక్ చేస్తున్నారన్న హరీశ్
- బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను రప్పించారని ఆరోపణ
- రాబోయేది తమ ప్రభుత్వమేనని వార్నింగ్

బీఆర్ఎస్ అగ్ర నాయకులతో పాటు ఎమ్మెల్యేల ఫోన్లను, వారి ఇళ్ల ముందున్న సీసీ కెమెరాలను ప్రైవేట్ హ్యాకర్ల ద్వారా కొందరు ఐపీఎస్ అధికారులు హ్యాక్ చేస్తున్నారని - మిగతా 2 లో

## దయచేసి వ్యక్తిగతంగా చొరవ తీసుకోండి

రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ




- చర్లపల్లి రైల్వే టెర్మినల్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల మౌలిక సదుపాయాలపై లేఖ
- గతంలోను ముఖ్యమంత్రికి లేఖ రాశానన్న కిషన్ రెడ్డి
- అయినప్పటికీ ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్న కేంద్రమంత్రి

చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మౌలిక సదుపాయాలకు సంబంధించి కేంద్రమంత్రి - మిగతా 2 లో


# రైతులకు గుడ్‌న్యూస్

ఫ్యూచర్ సిటీ భూములపై రేవంత్ కీలక హామీ

- వేసవిలో చెమటలు ఎందుకు ఎక్కువగా వస్తాయి?
- ఈ ప్రాజెక్టు కేవలం ఇటుకలు, సిమెంట్ కట్టడం మాత్రమే
- రాజకీయ పరిణామాల గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష
- ఫామ్‌హౌజ్‌కే పరిమితమైన నేతలు ఒకవైపు, ప్రజల మధ్య తిరుగుతూ విషం




తెలంగాణ రాష్ట్ర రాజధాని మకుటంలో మరో మణిహారంగా నిలవనున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' నిర్మాణ ప్రక్రియలో ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. మంగళవారం రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత వైభవంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాబోయే తరాల కోసం నిర్మిస్తున్న ఈ మహానగర అభివృద్ధిలో స్థానిక రైతులు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ ప్రాజెక్టు కేవలం ఇటుకలు, సిమెంట్ కట్టడం మాత్రమే కాదని, తెలంగాణ భవిష్యత్తును మార్చే శక్తి అని ఆయన అభివర్ణించారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి భూములు ఇస్తున్న రైతుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. ప్రాజెక్టు కోసం భూములిచ్చే రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, వారు గర్వంగా, ఆనందంగా పరిహారం తీసుకునేలా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. భూసేకరణ ప్రక్రియలో



## ఇరాన్ పతనం అంచున ఉంది

- వాళ్లే మాకు చెప్పారు: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్య
- హర్మూజ్ దిగ్బంధనాన్ని ముగించాలని ఇరాన్ కోరిందన్న ట్రంప్
- ఇరాన్ తమ నాయకత్వాన్ని చక్కదిద్దుకునే పనిలో ఉందని వ్యాఖ్య
- అంతర్గత విభేదాలను వారు పరిష్కరించుకోవాలని సూచన

ఇరాన్ పతనం అంచున ఉందని, ఈ విషయాన్ని స్వయంగా ఆ దేశ ప్రతినిధులే తమకు చెప్పారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ - మిగతా 2 లో

## ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు చుక్కలు చూపించింది ఇదే

భారత్‌కు మరో ఎస్-400..

- మేలో భారత్‌కు చేరుకోనున్న మరో ఎస్-400
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు చెమలు పట్టించిన డిఫెన్స్ సిస్టమ్
- వీటి రాకతో పాక్ సరిహద్దులో పటిష్ఠ భద్రత
- స్వదేశీ పరిజ్ఞానంతోనూ సిద్ధమవుతున్న క్షిపణి వ్యవస్థలు



భారత వైమానిక దళం (ఐఏఎఫ్) పాకిస్థాన్ సరిహద్దుల్లో అత్యంత పటిష్ఠమైన రక్షణ వ్యవస్థను నిర్మిస్తోంది. రష్యా నుంచి మే నెలలో మరో ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ భారత్‌కు చేరుకోనుంది. దీన్ని రాజస్థాన్, పంజాబ్ సెక్టార్లలో మోహరించనున్నారు. ఈ ప్రాంతాలకు డ్రోన్లు, క్షిపణుల ముప్పు ఎక్కువగా ఉంటుంది. ఈ కొత్త ఎస్-400 స్క్వాడ్రన్ ఆ ముప్పును అడ్డుకుని సరిహద్దుల్లో ఎటువంటి లోపాలు లేకుండా చేస్తుంది. - మిగతా 2 లో

# మా ఫోన్లు హ్యాక్ చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి - మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కొందరు ఐపీఎస్ అధికారులు బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను రప్పించి తమ వ్యక్తిగత సంభాషణలు, సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్నారని మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు రిటైర్ అయినా వదిలిపెట్టమని, రాబోయేది తమ ప్రభుత్వమేనని హెచ్చరించారు. బాధ్యులైన వారు సొంత ఖర్చులతో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌తో పాటు ఇతర నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ వేధిస్తోందని ధ్వజమెత్తారు. బెయిల్ వచ్చే సమయంలో పీటీ వారెంట్లు తెచ్చి మరీ జైల్లో ఉంచుతున్నారని ఆరోపించారు. రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ మోసం చేసిందని, ధాన్యానికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగ్గొట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.

# ఇరాన్ పతనం అంచున ఉంది

మొదటిపేజీ తరువాయి - తెలిపారు. వీలైనంత త్వరగా హర్మూజ్ జలసంధిని కూడా తెరవాలని వారు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. హర్మూజ్ దిగ్బంధనాన్ని ముగించాలని వారు తమను కోరారని 'ట్రూత్' సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్టు పెట్టారు. ఇరాన్ తమ నాయకత్వాన్ని చక్కదిద్దుకునే పనిలో ఉందని ఆసక్తికర వ్యాఖ్య చేశారు. సుదీర్ఘ యుద్ధం కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తమ దేశ ప్రతినిధులతో చర్చల విషయంలో ఇరాన్ ప్రభుత్వంలో ఉన్న అంతర్గత విభేదాలను వాళ్లు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. అయితే ఇరాన్ నుంచి ఎవరి ద్వారా తనకు ఈ సమాచారం అందిందనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. అలాగే ఈ సంభాషణ నేరుగా జరిగిందా లేక మధ్యవర్తి ద్వారా తెలిసిందా? రిపబ్లికన్ ప్రభుత్వంలో ఎవరికి ఈ సమాచారం అందింది? అనే ప్రశ్నలపై కూడా వైట్ హౌస్ స్పందించలేదు.

## ఆ వాహనాలకు భవిష్యత్తు లేదు: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

మొదటిపేజీ తరువాయి - బస్ వరల్డ్ ఇండియా 2026 కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మన దేశంలో ప్రజారవాణా వ్యవస్థలో శిలాజ ఇంధనాలకు భవిష్యత్తు లేదని అన్నారు. హైడ్రోజన్, ఇథనాల్, సీఎన్జీ, ఎల్ఎన్జీ, ఎలక్ట్రిక్ వాహనాల వైపు మారాలని సూచించారు. భౌగోళిక రాజకీయ అస్థిరతల కారణంగా చమురు సరఫరా గొలుసులో ఆందోళనలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో, ప్రత్యామ్నాయం చూడాలనే చర్చ సాగుతోంది. ఇలాంటి తరుణంలో గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. బయోఫ్యూయల్ వంటి స్వదేశీ, స్వచ్ఛమైన ఇంధనాల వైపు మళ్లడం తప్పనిసరి అన్నారు. రవాణా రంగం తక్కువ ఖర్చుతో కూడిన, కాలుష్యరహిత, స్వదేశీ పరిష్కారాలపై దృష్టి సారించాలని సూచించారు. ఖర్చు తగ్గించుకోవడానికి భద్రత, నాణ్యత విషయాల్లో రాజీపడకూడదని బస్సుల తయారీదారులను ఉద్దేశించి సూచించారు. ప్రజలు ఇప్పుడు చౌక వాహనం కంటే సురక్షితమైన, మెరుగైన వాహనానికే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలో బస్సుల తయారీ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి వెయ్యి మంది కోసం ఎనిమిది బస్సులు ఉంటే, మన దేశంలో కేవలం రెండు ఉన్నాయని అన్నారు. రాబోయే మూడేళ్లలో ఎలక్ట్రిక్ బస్సుల అవసరం 1.5 లక్షల యూనిట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

# ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్న రాజ్‌నాథ్ సింగ్

మొదటిపేజీ తరువాయి - సింగ్ అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత సంవత్సరం జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని అన్నారు. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి, ఉగ్రవాదులు ఎక్కడున్నా తప్పించుకోలేరని నిరూపించిందని అన్నారు. ఉగ్రవాదం ప్రపంచానికి ప్రధాన సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ మద్దతుతో జరిగి సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని ఈ సందర్భంగా కోరారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ ముందుండాలని కోరారు. గత కొన్నేళ్లుగా జరుగుతున్న వరుస ఘర్షణల కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఇటీవలి యుద్ధాలను ఉద్దేశించి అన్నారు.

## ఎక్కడా లేని ఇంధన కొరత ఏపీలోనే ఎందుకొచ్చింది?

మొదటిపేజీ తరువాయి - తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రూ.500 డీజిల్ కోసం ఓ ఆక్వా రైతు పడిన ఆవేదనను ప్రస్తావిస్తూ, ఇది రైతులను రక్షించే ప్రభుత్వమా లేక భక్షించే ప్రభుత్వమా అని ఘాటుగా ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో ఆక్వా రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, ఇది వారి పాలిట శాపంగా పరిణమించిందని ఆమె విమర్శించారు. ఈ మేరకు ఆమె ఓ రైతు ఆక్రోశిస్తున్న ఓ వీడియో పంచుకున్నారు. "కూటమి పాపం.. ఆక్వా రైతన్న పాలిట శాపం. రాష్ట్రంలో ఇంధన సంక్షోభం రొయ్య రైతులకు అంతులేని కష్టం. కంటికి రెప్పలా చూసుకొనే రొయ్య పిల్లలను బ్రతికించేందుకు ఓ పెట్రోల్ బంకు దగ్గర రైతన్న పడిన ఆవేదన వర్ణనాతీతం. రూ. 500 డీజిల్ కోసం ఆ రైతు రోదించిన తీరు చూసి కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలి. "అన్నా నాకు ఫ్యాన్ సీట్లు (ఏరేటర్) తిరగాలన్నా .. అప్పుచేసి రొయ్య పిల్ల వేశాను.. ఫ్యాన్ సీట్లు తిరగకపోతే నా రొయ్య పిల్ల చచ్చిపోద్ది అన్న" రైతన్న ఆవేదన వింటుంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా లేనట్లా చంద్రబాబు గారి ఛాతిలో ఉన్నది గుండెనా బండనా ఇది రైతన్నను రక్షించే ప్రభుత్వమా? భక్షించే ప్రభుత్వమా ఇదేనా చంద్రబాబు గారి విజినరీ దీన్నే అంటారా అద్భుతమైన గుడ్ గవర్నెన్స్ రైతులతో కాళ్లు పట్టించుకున్న పాపం ఈ కూటమి ప్రభుత్వానికి తగలకపోదు. ఎక్కడా లేని ఇంధన సంక్షోభం ఏపీలోనే ఎందుకొచ్చింది ఎన్డీయే పాలిత రాష్ట్రంలో ఇంధనం కోసం ప్రజల పడిగాపులా పెట్రోల్ బంకుల దగ్గర మల్లయుద్ధాలా? రేషన్ విధానంలో పెట్రోల్, డీజిల్ పోయడమా? సరిపడేంత ఇంధనం ఉంటే దాదాపు 3 వేల బంకుల్లో నో స్టాక్ బోర్డులు ఇవ్వాల్టికి ఎందుకున్నాయి ఇదేనా రాష్ట్ర ప్రజలపై కేంద్రానికున్న చిత్తశుద్ధి ఇందుకేనా పడి పడి మోదీజీకి మద్దతు ఇచ్చేది బంకుల దగ్గర జనాలు అవస్థలు పడుతుంటే, ప్రత్యక్షంగా అన్నీ రంగాలపై ఇంధన సంక్షోభం తీవ్ర పరిణామాలు చూపిస్తుంటే, ఇంకా బీజేపీ భజన చేయడానికి, మోదీగారి తొత్తుగా ఉండటానికి చంద్రబాబు గారు సిగ్గుపడాలి. రాష్ట్రంపై బీజేపీకి పట్టింపు లేదనడానికి ఇంధన సంక్షోభం ఒక నిదర్శనం. వదంతులు నమ్మొద్దని చెప్పే బదులు... ఇప్పటికైనా కళ్లు తెరవండి చంద్రబాబు గారు" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# రైతులకు గుడ్‌న్యూస్..

మొదటిపేజీ తరువాయి - రైతుల మనసుల్లో ఎలాంటి అభద్రతా భావం తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కోసం తమ సొంత భూములను త్యాగం చేసే రైతులను అధికారులు గౌరవించాలని, ముఖ్యంగా పేద రైతుల విషయంలో మానవత్వంతో వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. రైతులు మరోచోట మెరుగైన భూమిని కొనుగోలు చేసేలా పారదర్శకమైన ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ బృహత్తర ప్రాజెక్టు విజయవంతం కావాలంటే కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సీఎం పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు, కార్పొరేటర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండాలని ఆయన కోరారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి వచ్చే గ్రామాల సర్పంచ్‌లను గౌరవించాలని, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో వారికి ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. తమ గ్రామాలను కూడా ఫ్యూచర్ సిటీలో కలపాలని స్థానికుల నుండి విజ్ఞప్తులు వస్తున్నాయని, అటువంటి వారు గ్రామసభల్లో తీర్మానం చేసి కలెక్టర్లకు పంపితే తప్పకుండా పరిశీలిస్తామని ఆయన ప్రకటించారు. రాజకీయ పరిణామాల గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న వారిని పురాణాల్లోని విద్రోహ శక్తులతో పోల్చారు. ఫామ్‌హౌజ్‌కే పరిమితమైన నేతలు ఒకవైపు, ప్రజల మధ్య తిరుగుతూ విషం చిమ్మే మరికొందరు నేతలు అభివృద్ధికి అడ్డం పడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయిన అసూయతో కొందరు చేస్తున్న విమర్శలను తాను పట్టించుకోనని, వారు ఎంతగా ఏడుస్తుంటే అభివృద్ధి పనులను అంత వేగంగా ముందుకు తీసుకెళ్తానని ఆయన ఎద్దేవా చేశారు.

### వేసవిలో చెమటలు ఎందుకు ఎక్కువగా వస్తాయి?

హైదరాబాద్ అభివృద్ధి ఏ ఒక్క వ్యక్తితోనో లేదా పార్టీతోనో ఆగిపోయేది కాదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాత నగరం, కొత్త నగరం, సైబరాబాద్ తర్వాత ఇప్పుడు 'నాలుగో నగరం'గా భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. గ్లోబల్ సిటీలతో పోటీ పడేలా అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఇక్కడ అందుబాటులోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేవలం నివాస ప్రాంతంగానే కాకుండా, పరిశ్రమలు, సాంకేతిక రంగాలకు ఈ నగరం చిరునామాగా మారుతుందని ఆయన వివరించారు. పనుల వేగంపై అధికారులకు గడువు విధిస్తూ, వచ్చే ఏడాది జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవనాన్ని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు. కమిషనరేట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు మెరుగుపడటమే కాకుండా, పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు భద్రతపై గట్టి భరోసా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉన్నతాధికారులు మరియు భారీ సంఖ్యలో తరలివచ్చిన స్థానిక ప్రజలు పాల్గొని ఫ్యూచర్ సిటీ ఆవిర్భావానికి మద్దతు తెలిపారు.

# ఒకసారి చేతులు కలిపితే పూర్తి బాధ్యత మాదే

మొదటిపేజీ తరువాయి - కేవలం గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకమైన మలుపు అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్‌లో మంగళవారం జరిగిన 'భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా, విశాఖ అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వ దార్శనికతను, లక్ష్యాలను ఆయన స్పష్టంగా వివరించారు. పెట్టుబడుల విషయంలో ఎంవోయూలపై కాకుండా, షేక్ హ్యాండ్‌లపై నమ్మకం ఉంచుతామని, ఒకసారి చేతులు కలిపితే ఆ ప్రాజెక్టును తమదిగా భావించి పూర్తి బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ఏపీ, విశాఖలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలేతో పాటు 49 కంపెనీల ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. "దశాబ్దాలుగా దేశ ఖనిజ సంపదను ప్రపంచానికి అందించిన విశాఖ నగరం.. ఉక్కు పునాదులపై నిర్మితమైంది. కానీ నేడు, ఈ ఉక్కు నగర పునాదులను కృత్రిమ మేధ (ఏఐ) విప్లవంపై నిర్మించబోతున్నాం. మన దేశ భవిష్యత్తును వైజాగ్ నిర్మించబోతోందని నేను బలంగా విశ్వసిస్తున్నాను" అని లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచం భారీ పరిశ్రమల నుంచి డిజిటల్ మౌలిక సదుపాయాల వైపు, తయారీ నుంచి మెషిన్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా మారుతోందని, ఈ మార్పులో విశాఖ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు.

### 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి.. 2 లక్షల ఉద్యోగాలు

గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చరిత్రాత్మకమని మంత్రి అభివర్ణించారు. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అయిన 15 బిలియన్ డాలర్లతో పాటు, ఒక గిగా వాట్ సామర్థ్యం గల డేటా సెంటర్ ఎకోసిస్టమ్ ఇక్కడ రూపుదిద్దుకోనుందని తెలిపారు. తొలిసారిగా విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నాయని, కనెక్టివిటీ విషయంలో ఇతర రాష్ట్రాలతో దీటుగా పోటీ పడతామని చెప్పారు. "ఒకప్పుడు ఓడరేవులు ఈ నగరాన్ని ప్రపంచంతో భౌతికంగా కలిపితే, ఇప్పుడు ఈ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు డిజిటల్‌గా అనుసంధానిస్తాయి. ఈ పెట్టుబడి వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, ఆర్థికాభివృద్ధికి ఒక మల్టిప్లయర్," అని లోకేష్ వివరించారు.

### 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ

2047 నాటికి విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. ఇటీవల ఆర్సెలార్ మిట్టల్‌తో కలిసి గ్రీన్ స్టీల్ సిటీకి శంకుస్థాపన చేశామని, అదేవిధంగా ఏఐ, డేటా, ఫార్మా, మెడికల్ డివైసెస్ రంగాల్లో భారీ అభివృద్ధి జరగనుందని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిని ఉదాహరణగా చూపుతూ, "ఒకప్పుడు సైబర్ టవర్స్ నిర్మాణానికి చంద్రబాబు గారు సంకల్పించినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. కానీ, స్పష్టమైన విజన్‌తో అది సాధ్యమైంది. హైదరాబాద్‌లో 30 ఏళ్లలో సాధించిన అభివృద్ధిని, విశాఖలో రాబోయే 10 ఏళ్లలోనే సాధించి చూపిస్తాం," అని ధీమా వ్యక్తం చేశారు.

### అదే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది

ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రమని, అందుకే తమలో అభివృద్ధి పట్ల కసి, పట్టుదల ఎక్కువగా ఉన్నాయని మంత్రి అన్నారు. "చరిత్రలో నాలుగుసార్లు రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం మాకు పడింది. మొదట మద్రాసులో, తర్వాత కర్నూలు రాజధానిగా, ఆ తర్వాత హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుని విడిపోయాం. ఈ అనుభవమే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది. మమ్మల్ని ఒక స్టార్టప్‌లా చూడండి" అని పారిశ్రామికవేత్తలను కోరారు. మా కేబినెట్‌లో 25 మంది మంత్రుల్లో 17 మంది, శాసనసభ్యుల్లో సగం మంది కొత్తవారేనని, అందరం ఉత్సాహంతో పనిచేస్తున్నామని చెప్పారు.

# ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు చుక్కలు చూపించింది ఇదే..

మొదటిపేజీ తరువాయి - **600 కిలోమీటర్ల నిఘా.. 300 లక్ష్యాలు**

ఎస్-400 వ్యవస్థలోని శక్తిమంతమైన రాడార్ (91ఎన్6ఈ) ఒకేసారి 300 లక్ష్యాలను గుర్తించగలదు. ఇది 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రు కదలికలను పసిగట్టగలదు. దీనివల్ల సరిహద్దుకు అవతల ఉన్న ఉగ్రవాద లాంచ్ ప్యాడ్లను కూడా భారత్ తన భూభాగం నుంచే గమనించవచ్చు. శత్రువులు క్షిపణిని ప్రయోగించే లోపే ఎస్-400 దాన్ని లాక్ చేసి, భారత్ అప్రమత్తం అయ్యేలా చేస్తుంది.

### బహుళ అంచెల రక్షణ కవచం

భారత్ కేవలం ఒక్క ఎస్-400 మీదనే ఆధారపడకుండా మూడు రకాల రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేస్తోంది. సుదూర లక్ష్యాల కోసం (400 కి.మీ) ఎస్-400 ట్రయంఫ్ సిస్టమ్‌ను సిద్ధం చేసింది. మధ్య శ్రేణి లక్ష్యాల కోసం (150-350 కి.మీ) స్వదేశీ పరిజ్ఞానంతో తయారవుతున్న 'ప్రాజెక్ట్ కుశ'ను వాడుకోనుంది. దగ్గరి లక్ష్యాల కోసం ఇజ్రాయెల్ సహకారంతో రూపొందించిన ఎంఆర్-ఎస్ఏఎం, భారత్ తయారు చేసిన సమర్ (ఎస్ఏఎంఏఆర్), ఆకాశ్ క్షిపణి వ్యవస్థలు ఉపయోగపడున్నాయి.

### 'ఆపరేషన్ సిందూర్' అనుభవం

మే 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎా-400 యుద్ధ సామర్థ్యం ఏంటో యావత్ ప్రపంచం చూసింది. ఆ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణులను ఇది విజయవంతంగా అడ్డుకుంది. ఆ అనుభవంతో భారత వైమానిక దళం ఈ క్షిపణి రక్షణ వ్యవస్థ సాఫ్ట్‌వేర్‌ను డ్రోన్ దాడులను కూడా తట్టుకునేలా మరింత ఆధునికీకరిస్తోంది.

### పటిష్ఠమైన రక్షణ వ్యవస్థ

అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ రష్యా-భారత్ రక్షణ ఒప్పందం ప్రకారం ఈ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోంది. 2026 నాటికి ఐదు స్క్వాడ్రన్‌లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే హిమాలయాల నుంచి కచ్ వరకు భారత్ చుట్టూ ఒక బలమైన రక్షణ కవచం ఏర్పడుతుంది.

# దయచేసి వ్యక్తిగతంగా చొరవ తీసుకోండి

మొదటిపేజీ తరువాయి - కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ పనుల నిమిత్తం గతంలో పలుమార్లు లేఖలు రాసినా అధికారుల నుంచి క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. "దయచేసి ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఆయా రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి" అని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, ప్రయాణికుల రాకపోకల మూలంగా నగరంలోని మూడు ప్రధాన రైల్వే స్టేషన్లు సికింద్రాబాద్, కాచిగూడ, హైదరాబాద్ టెర్మినళ్లపై అధిక భారం పడుతోందని గుర్తు చేశారు. ఈ సమస్యకు పరిష్కారంగానే చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద రూ.430 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో కొత్త టెర్మినల్‌ను కేంద్రం అభివృద్ధి చేసిందని అన్నారు. గత సంవత్సరం ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ టెర్మినల్ నుంచి పదుల సంఖ్యలో రైళ్లు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. రోజురోజుకు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నందున రైల్వే స్టేషన్‌కు వెలుపల అప్రోచ్ రోడ్లను విస్తరించాల్సి ఉందని అన్నారు. స్టేషన్‌కు ఇరువైపులా పార్కింగ్ తదితర అవసరాల కోసం కూడా భూసేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. చర్లపల్లి స్టేషన్ నుంచి ఎఫ్‌సీఐ గోడౌన్‌కు 200 అడుగుల వెడల్పుతో, భరత్ నగర్, ఈసీ నగర్‌ల వైపు 100 అడుగుల చొప్పున వెడల్పుతో రోడ్లను విస్తరించాలని కోరారు. చర్లపల్లి టెర్మినల్‌కు నీటి సరఫరా కనెక్షన్‌ను ఏర్పాటు చేయడానికి రైల్వే శాఖ రూ.4 కోట్లు జమ చేసిందని, ఈ నీటి కనెక్షన్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తు రద్దీని దృష్టిలో పెట్టుకుని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక సౌకర్యాలతో పునరాభివృద్ధి చేస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్ వద్ద ఆల్ఫా హోటల్ నుంచి రేతిఫైల్ బస్ స్టేషన్ వరకు ఉన్న రహదారిని 120 అడుగుల వెడల్పుతో విస్తరించాల్సి ఉందని అన్నారు. ఈ అభివృద్ధి పనుల కోసం రైల్వే శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నివేదించామని అన్నారు. ఈ పెండింగ్ పనులకు సంబంధించి 2022, 2023 సంవత్సరాలలో నాటి ముఖ్యమంత్రికి రెండుసార్లు లేఖలు రాశానని గుర్తు చేశారు. 2024లో మీకు కూడా లేఖ రాశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అయినా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదని అన్నారు. తాను ఉత్తరం రాసిన తర్వాత మీరు పనులు ప్రారంభించాలని ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి ఫలితం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ పనులను పూర్తి చేయాలని తన లేఖలో కిషన్ రెడ్డి కోరారు.

# విశాఖ ఇకపై 'ఏఐ పట్నం'


మొదటిపేజీ తరువాయి - ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "అప్పట్లో చంద్రబాబు నిర్మించిన సైబర్ టవర్స్ నేడు ఐటీ రంగానికి వెన్నెముకగా నిలిచాయి. ఇప్పుడు అదే స్ఫూర్తితో విశాఖలో నిర్మిస్తున్న ఏఐ డేటా హబ్ ప్రపంచస్థాయి నిపుణులను ఆకర్షిస్తుంది. ఆయన నిజమైన విజనరీ లీడర్" అని కొనియాడారు. ఐటీ మంత్రి నారా లోకేశ్ శక్తిసామర్థ్యాలను వైష్ణవ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రాజెక్టుపై లోకేశ్‌కు ఉన్న స్పష్టత, సమస్యలను పరిష్కరించే తీరు యువ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లు పార్లమెంట్‌లో ఏపీ గొంతుకగా నిలుస్తున్నారని మెచ్చుకున్నారు.

### అశ్వినీ వైష్ణవ్ ప్రసంగంలోని హైలైట్స్:

"విజనరీ లీడర్ చంద్రబాబు హైదరాబాద్ లో నిర్మించిన సైబర్ టవర్ ఐటీకి ఐకానిక్. గూగుల్ ఏఐ డేటా సెంటర్ తో విశాఖపట్నం ఇక ఏఐ పట్నంగా మారుతుంది. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ కు సెల్యూట్ చేస్తున్నాను. విద్య, వైద్యం, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో ఏఐ విప్లవం వస్తోంది. గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ ద్వారా విశేషమైన సేవలు అందుతాయి. ఎంఓయూ చేసుకున్న అతి తక్కువ సమయంలో గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన జరుగుతోంది. ఏఐ డేటా సెంటర్ ను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించుకునే రోజు దగ్గర్లోనే ఉంది. ఐటీ సేవల రంగంలో భారత్ లీడర్ గా ఎదిగింది. మన దేశంలోని నాయకత్వం కీలకంగా వ్యవహరించింది. గతంలో ఉత్పత్తి రంగంపై భారత్ ముందుకు వెళ్లలేకపోయింది. సెమీ కండక్టర్లు, చిప్, ల్యాప్ టాప్, మొబైల్ ఉత్పత్తుల లాంటి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో వెనుకబడ్డాం. ప్రధాని మోదీ చొరవతో మొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఇప్పుడు ముందడుగు వేశాం. భారత్ నుంచి ఇప్పుడు మొబైల్ ఫోన్లు అత్యధికంగా ఎగుమతి అవుతున్నాయి. దేశీయంగా అవసరమైన 50 శాతం ఎలక్ట్రానిక్ పరికరాలను మన దేశంలోనే ఉత్పత్తి చేసుకుంటున్నాం. మేజర్ ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్, డిజైన్ చేసే దేశంగా భారతదేశాన్ని గుర్తించాలి. సెమీ కండక్టర్ మిషన్ లో భాగంగా ఇప్పటికే వాణిజ్య పరమైన ఉత్పత్తిని ప్రారంభించాం. సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తిలో భారత్ ఎంతో ఎదిగింది. డేటా సెంటర్లకు అవసరమైన సర్వర్లను కూడా దేశంలోనే ఉత్పత్తి చేసేలా టెక్ కంపెనీలు కృషి చేయాలి. గూగుల్ కూడా తమ సర్వర్లను, జీపీయూ, చిప్ లను ఇక్కడే ఉత్పత్తి చేసేలా చూడాలి. భారతదేశం చేస్తున్న ఈ సూచనను గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కు కూడా తెలియచేయాలని విజ్ఞప్తి. తక్కువ వ్యయంతోనే నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేందుకు వీలుంది. విశాఖ నుంచి 3 సబ్ సీ కేబుల్స్ ను వేస్తున్నందుకు గూగుల్ కు ధన్యవాదాలు. ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్ మీదుగా యూరోప్ కు, అఫ్రికా మీదుగా అమెరికాకు వెళ్లేలా ఈ సబ్ సీ కేబుల్స్ వేస్తున్నారు. డబుల్ ఇంజన్ బులెట్ ట్రైన్ సర్కార్ ద్వారా ఏపీకి రూ. 10,134 కోట్ల రైల్వే బడ్జెట్ ను కేటాయించాం. గతంలో ఉమ్మడి ఏపీకి కేవలం రూ. 886 కోట్లు మాత్రమే బడ్జెట్ ఉండేది. ప్రస్తుతం రూ.1.06 లక్షల కోట్ల రైల్వే ప్రాజెక్టులు ఏపీని కనెక్ట్ చేస్తూ నిర్మాణంలో ఉన్నాయి. దేశంలోనే తొలిసారి నవ నిర్మాణ్ ప్రాజెక్టు ద్వారా ఏపీలో 74 స్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. 832 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణం జరిగాయి. 1039 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ నిర్మాణం జరుగుతోంది. 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేసుకున్న రాష్ట్రం ఏపీ. 16 వందే భారత్ సర్వీసులు ఏపీలో నడుస్తున్నాయి. 22 అమృత్ భారత్ సర్వీసులు కూడా ఏపీ నుంచి నడుస్తున్నాయి. రైళ్ల డిజైన్, ఉత్పత్తిలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఏపీలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ లాంటి కీలకమైన విభజన హామీని కేంద్రం నెరవేర్చింది. 2026 జూన్ 1 తేదీన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను అధికారికంగా నోటిఫై చేయబోతున్నాం. అమరావతి నుంచి హైదరాబాద్ కు బులెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా త్వరలోనే సాకారం కాబోతోంది. 70 నిమిషాల్లో అమరావతి నుంచి హైదరాబాద్ కు చేరుకునేలా ఈ ప్రాజెక్టు వస్తోంది. 112 నిమిషాల్లో అమరావతి నుంచి చెన్నైకు చేరుకునేలా బులెట్ ట్రైన్ నిర్మాణం చేస్తాం. అభివృద్ధిలోనూ, సంక్షేమంలోనూ దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుంది. ప్రతిపక్ష పార్టీలు మాత్రం ప్రతీ అంశాన్నీ రాజకీయం చేస్తున్నాయి. కోల్ కోతా నుంచి చెన్నై వరకూ ఉన్న తూర్పు కోస్తా రైల్వే డబుల్ లైన్లను ఫోర్ లైన్లుగా మారుస్తాం. కంటైనర్, ఫ్రైట్ ట్రైన్లతో పాటు 500 రైళ్లతో ఈ ప్రాంతాన్ని అనుసంధానిస్తాం" అని తెలిపారు.

# మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తా : ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి - పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని అన్నారు. కాంగ్రెస్, ఎస్పీ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాల వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీలు, పార్లమెంట్‌లకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని, అందువల్లే 40 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకుంటూనే ఉన్నారని తెలిపారు. వారణాసిలో నిర్వహించిన సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ, తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని అన్నారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహా యజ్ఞం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నానని ప్రధాని మోదీ అన్నారు. అందుకు మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకునేందుకు వారణాసి వచ్చానని ప్రధాని పేర్కొన్నారు. ఈ బిల్లును తేవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని, ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని వ్యాఖ్యానించారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని కోరుకున్నానని చెప్పారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అధికారం తమ కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, చట్టాన్ని అమలు చేసే వరకు




పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. "ఈ మహా యజ్ఞం ప్రారంభించేందుకు సోదరీమణులు, కుమార్తెలు అందరి ఆశీస్సులు కోరేందుకు ఈరోజు వచ్చాను. కాశీ ఎంపీగా, దేశ ప్రధానమంత్రిగా, దేశ సంక్షేమం కోసం ఒక ప్రధాన లక్ష్యాన్ని సాధించడానికి నాకు మీ ఆశీస్సులు కావాలి. ఆ ప్రధాన లక్ష్యం లోక్‌సభ, విధానసభల్లో మహిళలకు రిజర్వేషన్లను అమలు చేయడం. ఈ సవరణ ద్వారా మరింత ఎక్కువ మంది మహిళలు అసెంబ్లీ, పార్లమెంటులోకి అడుగుపెట్టే అవకాశం లభించేది. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ౹వీజ, ణవీఖ వంటి పార్టీలు మరోసారి దేశంలోని మహిళలకు ద్రోహం చేశాయి. గత 40 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ల అమలుకు ఈ పార్టీలే అడ్డుకట్ట వేశాయి. ఇప్పుడు సమాజ్‌వాదీ పార్టీ మరోసారి దీనికి 'రెడ్ సిగ్నల్' (అడ్డు) చూపించింది. మీ అందరికీ నేను హామీ ఇస్తున్నాను. మీ రిజర్వేషన్ హక్కులు అమలు అయ్యేలా చూడటానికి నేను శాయశక్తులా కృషి చేస్తాను. అసలు నిజం ఏమిటంటే, ఈ కుటుంబ రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాలపై ఆధారపడే పార్టీలన్నీ మహిళల శక్తిని చూసి భయపడుతున్నాయి. మీ అందరినీ చూసి వారు భయపడుతున్నారు. "

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

అంతకుముందు ఉత్తర్‌ప్రదేశ్- ముంబయి మధ్య రైలు అనుసంధానాన్ని పెంచుతూ రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని ఈ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. వారణాసి-పుణె, అయోధ్య-ముంబయి మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. కొత్తగా ప్రారంభించిన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ద్వారా కాశీ విశ్వనాథ క్షేత్రం, అయోధ్య రామ మందిరానికి చేరుకోవడం సులభతరమవుతుందని ప్రధాని మోదీ తెలిపారు. ముంబయి, పుణె వంటి మెట్రో నగరాల నుంచి నేరుగా రైలు సౌకర్యం కల్పించడం వల్ల పర్యాటక రంగానికి భారీ ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో పాటు సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఈ రైళ్ల రూపకల్పన జరిగినట్లు వెల్లడించారు.

## పుట్ట ఎల్లమ్మకు గౌడ సభ్యులపై వివక్ష

-మోర్తాడ్ పోలీస్ స్టేషన్ లోను జరగని న్యాయం.



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మోర్తాడ్ గౌడుల కుల దైవం పుట్ట ఎల్లమ్మ తల్లి దేవి ప్రతిష్టాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా గౌడ కుటుంబాల సమక్షంలో జరపాల్సి ఉండగా ఒక పంథా సభ్యులపై వివక్ష చూపిన ఘటన మోర్తాడ్ మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పుట్ట ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన విషయంలో మూడు పంతాల సభ్యులు హాజరై చీటీల ప్రతిపాదికన ఎవరికి వస్తె వారు 9 మంది గౌడ సభ్యులు,9 సాంప్రదాయ పద్ధతులను ఎల్లమ్మ తల్లికి సమర్పించాలి కొందరు గౌడ సంఘ సభ్యులు ఎవరికి చెప్పకుండా చీటీలు వేసి 2 పంతాల సభ్యులే సాంప్రదాయ పద్ధతులను పంచుకున్నారు.అలాగే గుడి నిర్మాణం జరిగేటప్పుడు మూడు పంతాల నుండి కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా, రెండు పంతాల గౌడ సంఘ సభ్యులలో కొందరు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని వివక్ష చూపడంతో ఈ నెల 18వ తారీకు మూడవ పంథా సంఘ సభ్యులు మోర్తాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.మోర్తాడు పోలీసులు స్పందించి ఇరు వర్గాల వారిని ఒప్పించి రెండు సాంప్రదాయ పద్ధతులు ఇవ్వాలని, కమిటీలో ముగ్గురు సభ్యులకు స్థానం కల్పించాలని, పుట్ట ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఆ పిమ్మట మూడో పంథా సంఘ సభ్యులకు పుట్ట ఎల్లమ్మ తల్లి ఆహ్వాన పత్రికను ఇంటింటికి తిరిగి పంచారు.పుట్ట ఎల్లమ్మ తల్లి ఆహ్వాన పత్రికను ఇంటింటికి పంచడం వరకు సబబుగానే ఉన్న మూడవ పంతాల సభ్యులకు పోలీస్ స్టేషన్లో ఒప్పుకున్నట్లుగా 2 సాంప్రదాయ పద్ధతులు, కమిటీలో చేర్పుపై ఇప్పటివరకు స్పష్టతను ఇవ్వలేదని తెలిసింది. ఇతరులకు ఆదర్శంగా ఉండాల్సిన గౌడ సంఘం, గౌడ కుటుంబంలో పుట్టి ఊరిలో ఉన్న సభ్యులకు న్యాయం చేయకపోవడంపై పలు విమర్శల పాలవడం తప్ప ఇంకేమీ ఉండదని పలువురు అంటున్నారు. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు చొరవ చూపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మూడవ పంథా సంఘ సభ్యులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మీనా ఇడ్లీ సెంటర్ మీనా వేషాలు

-పైపులైన్ పగిలి దుర్వాసన వస్తుందంటే దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపణ..?



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం విజయ్ పబ్లిక్ స్కూల్ వద్ద గల మీనా ఇడ్లీ సెంటర్ కు సంబంధించిన పైపులైను పగిలి మురుగునీరు రోడ్డుపై ప్రవహించి దుర్వాసన వస్తుందని వ్యాపార సముదాయాల వ్యక్తులు ఫిర్యాదు చేస్తే దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. మురుగునీరు రోడ్డుపై నుంచి వెళితే మీకేమవుతుందని మమ్మల్ని తిరిగి ప్రశ్నిస్తున్నారని వాపోతున్నారు. మీనా ఇడ్లీ సెంటర్ దౌర్జన్యాలకు భయపడి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడానికి జంకుతున్నారు. మీనా ఇడ్లీ పైపులైను సరిచేసి ఇడ్లీ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్దిదారుల ముఖాల్లో చిరునవ్వులు...!




**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కళ్యాణలక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలు లబ్దిదారులకు ఎంతో మేలు చేస్తున్నాయి..ఈ పథకాలకు సంబంధించి మంజూరైన చెక్కులను సోమవారం చండూరు తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా పంపిణీ చేశారు..ఈ కార్యక్రమానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..ఈ సందర్భంగా లబ్దిదారులకు చెక్కులను అందజేస్తూ, ప్రభుత్వం ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందని వారు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకాంత్ శర్మ, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు,సర్పంచులు,వార్డ్ మెంబర్లు,ఇతర ప్రజా ప్రతినిధులు,రెవెన్యూ అధికారులు ఆర్.ఐలు,ప్రసన్న,మురళీకృష్ణ,అంతేకాకుండా,కార్యాలయ సిబ్బంది పాల్గొని,కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు..లబ్ధిదారులు తమకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు...

## సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ మృతి తీరని లోటు...!

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు(పిఆర్ఓ)మారబోయిన మధుసూదన్ అకాల మరణం పట్ల నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..మంగళవారం మిర్యాలగూడలోని మధుసూదన్ నివాసానికి చేరుకున్న ఆయన, మధుసూదన్ భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు..మధుసూదన్ పార్థివ దేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన పున్న కైలాష్ నేత, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు..అనంతరం మధుసూదన్ కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు..ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం తరఫున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు..ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత మాట్లాడుతూ..మధుసూదన్ మరణం ఉమ్మడి నల్లగొండ జిల్లా జర్నలిజం రంగానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు..ఆయన తన సుదీర్ఘ జర్నలిజం ప్రస్థానంలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని గుర్తు చేసుకున్నారు..మధుసూదన్ అంత్యక్రియల్లో జిల్లాలోని పలువురు రాజకీయ నాయకులు,జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని తమ నివాళులర్పించారు.

## చండూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా టి.రాము...!

**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా టి. రాము బాధ్యతలు చేపట్టారు..పోలీస్ శాఖలో జరిగిన సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా ఆయన చండూరుకు నియమితులయ్యారు..ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ ఆదిరెడ్డి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో రాము బాధ్యతలు స్వీకరించారు..టి. రాము గతంలో నల్లగొండ జిల్లా క్రైమ్ కంట్రోల్ స్టేషన్ సిసిఎస్ లో సీఐగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందారు..శాంతిభద్రతల పరిరక్షణలోనూ, నేరాల అదుపులోనూ ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది..జిల్లాలోని భౌగోళిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న అధికారిగా ఆయనకు పేరుంది,చండూరులో ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వర్తించిన సీఐ ఆదిరెడ్డి, ఇక్కడి నుండి నల్లగొండ సీసీఎస్కు బదిలీ అయ్యారు..అంటే, రాము పని చేసిన స్థానానికి ఆదిరెడ్డి, ఆదిరెడ్డి పని చేసిన స్థానానికి రాము బదిలీపై వెళ్లడం గమనార్హం..అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజలకు పోలీస్ సేవలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. బాధ్యతలు చేపట్టిన నూతన సీఐకి పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు...

# కేకే 2 ఓసీపీలో కార్మిక బాట కార్యక్రమం







**బెల్లంపల్లి ఏప్రిల్ 28(అఖండ భూమి):** బెల్లంపల్లి సింగరేణి కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేకే 2 ఓసీపీ లోని పెండింగ్ సమస్యలు కార్మికులు ఎదురుకుంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్.మందమర్రి ఏరియాలోని కెకె 2 ఓసీపీలో కార్మిక బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్మికులు తమ సమస్యలను టిఎన్టియుసి నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది.ప్రధానంగా సింగరేణిలో కార్మికులు పూర్తి సర్వీసు చేసి పదవి విరమణ చేసిన రోజున తమకు రావలసిన తర్మినల్ బెనిఫిట్స్ ఇవ్వడంలేదని,గ్రాట్యుటీ డబ్బుల కొరకు తుమ్మకు రావలసిన పెన్షన్ సకాలంలో అందివ్వడంలేదు అట్టి డబ్బుల కొరకు సీఎం,పిఎఫ్ ఆఫీసుల చుట్టూ తిరగవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మెడికల్ బోర్డుకు మెడికల్ అన్ఫిట్ కొరకు మూడు సంవత్సరాల ముందు దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని సింగరేణిలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పట్టించుకోవడంలేదని సిపిఎంఆర్ఎస్ అధికారులకు 25 లక్షలు కట్టిస్తున్నారని,అధికారులకు ఇస్తున్న మాదిరిగా రిటైర్డ్ కార్మికులకు కూడా 25 లక్షలు చెల్లించాలని రిటైర్డ్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా పెన్షన్ ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులకు పర్మనెంట్ సమాన పనికి సమాన వేతనం కట్టి ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నదన్నారు.అలాగే కోల్ ఇండియాలో ఫస్ట్ క్యాటగిరి వేతనం కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న సింగరేణిలో ఇవ్వడం లేదు వెంటనే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఫస్ట్ కేటగిరి వేతనం కట్టి ఇవ్వాలన్నారు.అనేక పెండింగ్ సమస్యలు ఇప్పుడ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవడం లేదని కార్మిక బాట కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకుల దృష్టికి తీసుకువచ్చారన్నారు.ఈ విషయాలపై జిఎం,అలాగే సీఎండి,తక్షణమే పరిష్కరించాలని టిఎన్టియుసి నాయకులు కోరుతున్నమ్మన్నారు.లేనియెడల కలిసి వచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.మణిరాం సింగ్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి, గడిపల్లి శంకర్ మందమర్రి ఏరియా నాయకులు, బొల్లు మల్లయ్య,ఎస్ఎస్.పాండే,టి.రాములు కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు, తిరుపతి,బి.రాజు,కె.సాయికుమార్,ఎస్.సాగర్,కొత్తూరి నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు...

# బెల్లంపల్లిలో ఉన్న 30 హాస్పిటల్స్ ను వంద పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలి

అన్ని రకాల వైద్యానికి సంబంధించిన డాక్టర్లను వెంటనే నియమించాలి

డాక్టర్ల కొరతతో ఇబ్బంది పడుతున్న బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు

బెల్లంపల్లిలో ఉన్న 30 పడకల ఆసుపత్రి పై బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించాలి

ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్




**బెల్లంపల్లి ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...బెల్లంపల్లి నియోజకవర్గములో 7 మండలాలకు పెద్దదిక్కు అయినా ఈ ప్రభుత్వ ఆసుపత్రి ఈ ఆస్పత్రి అరకుర వసతులతో నడుస్తా ఉంది ఈ ఆస్పత్రికి సరిపడే డాక్టర్ లేక బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 2022లో అప్పటి వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వచ్చి ఈ హాస్పిటల్ వంద పడకల ఆసుపత్రి అని అట్టహాసంగా ఓపెనింగ్ చేసి వెళ్లారే తప్ప ఇంతవరకు వంద పడకల ఆసుపత్రిగా మార్చకపోవడం అన్నది చాలా సిగ్గుచేటన్నారు.మరి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికీ మూడు సంవత్సరాలు కావస్తున్నా కూడా ఈ యొక్క 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చకపోవడం అనేది చాలా బాధాకరమన్నారు.ఏ చిన్న రోగానికైనా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారిని మంచిర్యాలలో ఉన్న జిల్లా ఆసుపత్రికి తరలించడం వల్ల మధ్యలోనే ప్రాణాలు విడిచే పరిస్థితి నెలకొంది అందువల్ల బెల్లంపల్లి నియోజకవర్గం ఓట్లతో గెలిచిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి స్పందించి బెల్లంపల్లిలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి వైద్యులను వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.లేనియెడల ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ఉన్న 30 పడకల ఆసుపత్రి ముందు ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు దుర్గం లక్ష్మి,జాడి రాజకుమార్,సబ్బని రాజశేఖర్,వంశీ, తదితరులు పాల్గొన్నారు...

# ఆరోగ్య సిబ్బందికి భద్రత ఏది..?

వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం..

రక్షణ లేని బ్రతుకులు..

భగభగ మండుతున్న ఎండల్లోను ఫీల్డ్ వర్క్..

కనీస కనికరం చూపని జిల్లా వైద్య యంత్రాంగం..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆరోగ్య కార్యకర్తల సమస్యలు, కష్టాలు, రోజురోజుకు చాలా క్లిష్టంగా మారుతున్నాయి. భగభగ మండుతున్న ఎండలు (46 డిగ్రీలు దాటిన) ఇంటింటి సర్వేలు, టీకాలు వేయడం, గర్భిణులు, బాలింతలకు, సేవలు చేయడం, వివిధ ప్రభుత్వ పథకాల రికార్డులను నిర్వహించడం వంటి అనేక పనులు ఒకే వ్యక్తి చేయాల్సి వస్తుందని వైద్య సిబ్బంది ఆరోపిస్తున్నారు. వాతావరణ పరిస్థితులను తట్టుకొని సేవలు అందించడం, కొన్ని సమయాల్లో ప్రజల నుండి సరైన సహకారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయపాలన లేకుండా అత్యవసర ప్రసవాలు, లేదా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు, రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేయాల్సి వస్తుందని, చేస్తున్న కృషికి తగ్గ వేతనం లభించడం లేదని, అలాగే తగిన గుర్తింపులు, ప్రశంసలు ఉండవని, ఈ సవాళ్లను అధిగమించడానికి, ప్రభుత్వం వారి సమస్యలపై దృష్టి సారించి తగిన ఆరోగ్య సిబ్బంది కి భద్రత కల్పించి, సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**వైద్య శాఖకు సెలవుల కరువు**

కరోనా వచ్చిన, పండుగలు ఉన్న, ఎండలు భగభగ మండుతున్న ప్రభుత్వ అధికారులకు సెలవులు ఉంటాయి. కానీ వైద్య శాఖ సిబ్బందికి మాత్రం ఎలాంటి సెలవులు ఉండవని, పైగా వడదెబ్బతో ప్రజలు ఆరోగ్య కేంద్రానికి వస్తే సేవలు చేయాలని అధికారులు ఆదేశిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాబు వర్క్ తో సతమతమవుతున్న తాము అవసరమున్న లేకున్నా ఆశా డే, అమ్మ ఒడి, జూమ్ మీటింగ్, మంత్లీ సమావేశం అంటూ నెలకు నాలుగు లేదా ఆరు రోజులు పి హెచ్ సి కి తప్పనిసరిగా వెళ్లవలసిన వస్తుందని ఆవేదన చెందుతున్నారు. మండుతున్న ఎండలకు కనీసం సబ్ సెంటర్లలో కూలర్ లాంటి కనీస సౌకర్యాలు లేవని, ఎండల్లోనూ ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సబ్ సెంటర్లలో ఉండవలసిందేనని జిల్లా వైద్య అధికారులు ఆదేశించడం బాదేస్తుందని, ఎండాకాలం పూర్తయ్యే వరకు ఫీల్డ్ వర్క్ లేకుండా సబ్ సెంటర్లలో ఒంటిగంట వరకు ఉండేలా చూడాలని వైద్యశాఖ అధికారులకు ఆరోగ్య సిబ్బంది ప్రార్థిస్తున్నారు.

# దివ్యాంగ సహకార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు, దివ్యాంగుల కోసం సహాయ ఉపకారణాల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో విద్యార్థులు , దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన 64 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు , పలు సహాయక ఉపకరణాలను అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధిగా జీవించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు మరియు దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. మొహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈరోజు అందజేసిన ద్విచక్ర వాహనాలు, ట్రైసైకిళ్లు వారికి ఉపాధి అవకాశాలు మరియు స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎంపీ సురేష్ షట్కర్ గారు మాట్లాడుతూ, దివ్యాంగుల అభివృద్ధి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్, ఉమెన్స్ వెల్ఫేర్ స్టేట్ సెక్రెటరీ , జిల్లా కలెక్టర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో సాగు, తాగు నీరు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులతో సమీక్ష సమావేశం

### జిల్లా మంత్రి సీతక్క..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అధ్యక్షతన సమీక్ష సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ , జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా, సాగునీటి పరిస్థితి, సివిల్ సప్లై, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎండాకాలంలో వడదెబ్బల నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 99 సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎండాకాలంలో జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సాగునీటి అవసరాలు కూడా సమయానికి తీర్చాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని తెలిపారు ప్రభుత్వ







సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని పేర్కొన్నారు. సివిల్ సప్లై వ్యవస్థలో ఎటువంటి లోపాలు లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని, తాగునీటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే ఎండాకాలంలో వడదెబ్బల నివారణకు గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ గారు మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తే రైతులకు పెద్దగా ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్రపై అవగాహన సదస్సు నిర్వహణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** విశ్వవిద్యాలయ అధ్యాపకులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయం తెలంగాణ ఉపకులపతి ప్రొఫెసర్ .టీ యాదగిరిరావు అన్నారు. మంగళవారం సర్పంచులకు డిజిటల్ టెక్నాలజీ అవసరం. ఎన్ ఐ ఆర్ డి సైంటిస్ట్. డా. మీ వి. రవిబాబు ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలన్నారు .జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి సర్పంచులకు అవగాహన కల్పించారు. దోమకొండ పోర్ట్ ట్రస్ట్ జి. ఎం వ్యర్థ పదార్థాల నుండి ఆర్థిక వనరుల సృష్టించుకోవాలన్నారు. ఎల్ గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్రపై అవగాహన సదస్సు ఒక్కరోజు శిక్షణ తరగతులలో ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం , దోమకొండ ఫోర్ట్ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ టీ. యాదగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. గ్రామాల్లో వసతుల కొరత వల్ల జరుగుతున్న వలసలను నివారించేందుకు సర్పంచులు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. పుస్తక జ్ఞానం కంటే అనుభవ జ్ఞానం గొప్పదన్నారు, రాజకీయాలలో గెలిచిన వ్యక్తులు ఓడిపోయిన వ్యక్తులను ప్రత్యర్థులుగా భావించకుండా అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి, అప్పుడే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుంది, గ్రామానికి సంబంధించిన పూర్తి సమాచారం సర్పంచులు సేకరించాలి అని తెలిపారు. ఎన్ఐఆర్డీపీర్ శాస్త్రవేత్త డా. ఎం.వి. రవిబాబు మాట్లాడుతూ. సర్పంచులకు డిజిటల్ టెక్నాలజీపై అవగాహన అవసరమని తెలిపారు. రైతుల అభివృద్ధికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జి ఐ ఎస్) వంటి సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. లైవ్ ఎన్జీవో వ్యవస్థాపకులు బాలప్రసాద్ గ్రామాభివృద్ధిని యువత, విద్య, రైతులు, ప్రకృతి పరిరక్షణ వంటి అంశాలపై కేంద్రీకరించాలని సూచించారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ సి.హెచ్. ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకుని నిష్పక్షపాతంగా అమలు చేయడం సర్పంచుల బాధ్యత అని తెలిపారు. పార్టీలు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తమ గ్రామాలలో ఒక ప్రత్యేకత ఉంటుందని , వంట వస్తువులు కావచ్చు, ఇప్ప పువ్వు నుండి ఇప్ప లడ్డు సృష్టించడం, వనరుల సద్వినియోగం గురించి వివరించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని ఒక గ్రామంలో ఆడపిల్ల పుడితే ఆ గ్రామస్తులు 11 చెట్లు పెట్టాలని నిర్ణయించడంతో ఆ గ్రామంలో నీటి కొరత తీరిందని, ఇలా ఆదర్శంగా తీసుకొని సర్పంచులు పనిచేయాలని సూచించారు. డాక్టర్ జి శ్రీనివాస్ సర్పంచులు వనరులను ఏ విధంగా వినియోగించుకోవాలో, అకౌంటింగ్ విధానాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు ఏ విధంగా చేకూర్చాలో వివరించారు దోమకొండ సర్పంచ్ ఐరెని నరసయ్య ఈ తరహా అవగాహన సదస్సులు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పలువురు సర్పంచులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, మహిళా సర్పంచులు మాట్లాడుతూ మహిళా సాదరికత కోసం, గ్రామ అభివృద్ధి కోసం, ప్రత్యేక కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్ లకు చిరు సన్మానం తో పాటు, సర్టిఫికెట్ ను అందించారు ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్, ప డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, దోమకొండ ట్రస్ట్ చైర్మన్ బాబ్జి గారు , శ్రీకాంత్ గౌడ్, కిషన్, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ గంగా కిషన్, రాజేష్, డాక్టర్ రామలింగం, డాక్టర్ ప్రవీణ్, రాజకీయ శాస్త్ర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల నీటి ముంపు (98 జీ.వో)బాధితులకు సంఘీ భావం తెలిపిన సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు...!!

**తక్షణమే 98 జీ.వో బాధితులకు న్యాయం చేయాలి....!!**

**674 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి....!!**

**32 మంది బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారు...!!**

**34 వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు...!!**

**సి.పి.ఐ(ఎం.ఎల్)లిబ రేషన్ పార్టీ డిమాండ్....!!**

**నందికొట్కూరు ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఎన్జీవో కార్యాలయం ముందర శ్రీశైలం నీటి ముంపు 98 జీ.వో బాధితుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మరియు జిల్లా నాయకత్వం సంఘీ భావం తెలియజేయడం జరిగింది.ఈ దీక్ష శిబిరానికి డాక్టర్ జయన్న అధ్యక్షత వహించారు.అనంతరం జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి భాగమైన శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణానికి సర్వం త్యాగం చేసిన నీటి ముంపు భాదితులకు ఇచ్చిన హామీ జీ.వో 98 ఉద్యోగ అమలు చెయ్యడంలో రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యము చేస్తున్నారని,చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 34 వ రోజులు అయిన కూడా ప్రభుత్వం స్పందించడం లేదు అన్నారు.కోస్తా తీర ప్రాంత ప్రజలకు 1085 మంది లస్కర్ ఉద్యోగాలు ఇచ్చారని వారి పైన ఉన్న ప్రేమ సర్వం త్యాగం చేసిన ఈ శ్రీశైలం నీటి ముంపు భాదితుల పైన చూపడం లేదని అన్నారు.నీటి ముంపు భాదితులు త్యాగాల ద్వారా నిలువ వున్న కృష్ణానది నీటిని కుప్పం వరకు సాగునీరుగా వాడుతున్నారని ఇది మా కన్నీళ్ళ ప్రవాహము కాదా...? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.కూటమిలోని ముగ్గురు ముఖ్య నాయకులు సీ.ఎం,చంద్రబాబు నాయుడు,లోకేష్ మరియు పవన్ కల్యాణ్ నంది కొట్కూరు పట్టణంలో బహిరంగ సభలో లక్షలాది మంది మధ్య జీ.వో 98 అమలు చేసి శ్రీశైలం నీటి ముంపు భాదితులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు.అది ఆచరించ కుండా ఆలస్యం చెయ్యడం వల్ల ఇప్పటికే 32 మంది ఆత్మహత్యలు చేసుకొని చనిపోయారు అన్నారు.ఇది ప్రభుత్వ పాలకుల పాపం కాదా..? అని సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పికెల్లి.వెంకటేశ్వర్లు ఆగ్రహించారు.మరణించిన కుటుంబాలు కుటుంభ పెద్ద కోల్పోవడంతో వారి పిల్లల చదువులు ఆగిపోయి,వివాహాలు కాక దిక్కు తెలియని స్థితిలో బ్రతుకు తున్నారని అన్నారు.ప్రభుత్వం పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేసి తమది మంచి ప్రభుత్వం అని నిరూపించు కోవాలి అన్నారు.పేరుకే ప్రచార ఆర్భాటాల ద్వారా ప్రజలకు మేలు కలగదు లేదు అని ఇది తీరని అన్యాయమని గద్దెనెక్క ముందు లక్షలాది మంది సాక్షిగా పలికిన మాటలు గద్దెనెక్కాక తరువాత గుర్తుండక పోవడం చాల దుర్మార్గమని అయన అన్నారు.ఈ దీక్షలో మురళి,బి.నాగేంద్రుడు,జమ్మన్న,పెద్ద.స్వామన్న మక్బుల్ పాల్గొన్నారు.సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్.బి.బి ముత్తు జాబి,పి.మణి కుమారి నాయకులు వేల్పుల.ఏసన్న టీ.నరసింహులు





లింగాల.శ్రీనివాసులు,వి.శ్రీరాములు లింగాల.శివ కుమార్ తదితరులు శ్రీశైల నీటి ముంపు బాధితులకు సంఘీ భావం తెలిపారు.

# పెట్రోల్ డీజిల్ ఇంధన కొరత పై. మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం



**పత్తికొండ ఏప్రిల్ 28 ఆఖండ భూమి న్యూస్** :పెట్రోల్,డీజిల్ కొరతపై మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ.తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు.మంగళవారం వైసిపి పార్టీ కార్యకర్తలకు కలిసి పెట్రోల్ డీజిల్ బంకులు తనిఖీ చేశారు అక్కడ నో స్టాక్ బోర్డ్ కనిపించడంతో అనంతరం అమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పాలన పూర్తిగా వైఫల్యానికి దారితీ సిం దని విమర్శించారు.పక్కరాష్ట్రాల్లో లేని ఇంధన కొరత మనరాష్ట్రంలో ఏర్పడ టం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలో అన్ని పె ట్రోల్ బంకుల్లో సమృద్ధిగా ఇంధనం అం దుబాటులో ఉందని చెప్పడం ద్వారా ప్ర జలను తప్పుదారి పట్టిస్తున్నారని ప్రభు త్వం పై మండిపడ్డారు.వెంటనే ప్రజాప్ర తినిధులు,అధికారులు స్పందించిసమ స్యను పరిష్కరించాలని డిమాండ్ చేశా రు.'నో స్టాక్' పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు.ప్రజలు పడుతున్న ఇ బ్బందులను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే కంగా టి శ్రీదేవమ్మ స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ ఎస్.నాగరత్నం. వైసిపి జిల్లా నాయకులు శ్రీరంగడు.అటి కెలగుండు బాబుల్ రెడ్డి.ఎంపీపీ నారా యణదాసు.కారంనాగరాజు.న్యాయవా ది నరసింహులు.శ్రీరాములు తదితరు లు పాల్గొన్నారు.

# లారీల కొరత లేకుండా చూడాలి

### -కమిషనర్ గోపు గంగాధర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, భీంగల్ పట్టణ కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లారీల కొరత లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. రైస్ మిల్లర్లతో మాట్లాడి లోడ్ అయిన లారీలను తొందరగా ఖాళీ చేసి వేరే కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లారీల కొరత లేకుండా చూస్తామని, దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేయాలని రైస్ మిల్ యజమానులతో మాట్లాడడం జరిగిందని రైతులకు తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఉన్నారు.

# పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం-సి.పి.ఎం జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వరావు




**నందికొట్కూరు ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణములో పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం నందికొట్కూరు సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం టి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర.మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి తొత్తుగా వ్యవహరించడం మూలంగా నేడు భారతదేశంలో పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ కొరత ఏర్పడిందని,వాటి మూలంగా హోటల్స్ మూసి వేశారు.చిన్న చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి.రైతులు,వాహన యజమానులు వివర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆరోపించారు.ధరలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి గ్యాస్ ధర పెంచారని వారు ఆరోపించారు.అమెరికా సామ్రాజ్యవాద దేశం ప్రపంచ ఆధిపత్యం కోసం గతంలో ఇరాక్ దేశ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ని హత్య చేశారు.మొన్న వెనిజులా అధ్యక్షుని అతని భార్యని పట్టుకొని అమెరికా దేశంలో బంధించారు.నేడు హెప్రాలతో ఇరాన్ పై దాడి చేసి ఆ దేశ సుప్రీం అధినేతను హత్య చేశారు.యుద్ధం చేసి పిల్లలను చంపుతున్నారని వారు ఆరోపించారు.అమెరికా దుర్మార్గాన్ని నరేంద్ర.మోడీ ఖండించ కుండా అమెరికా వత్తాసు పలకడం విచారకర మన్నారు,అమెరికా అధ్యక్షుడు ట్రంపు రష్యా నుంచి మన దేశానికి చిమురు నిలిపి వేయమంటే నిలిపి వేశారు.50% పన్నులు వేసిన ఎదిరించ లేకపోవడం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమెరికాకు లొంగి పోయిందని వారు ఆరోపించారు.నేడు తమిళనాడు,కేరళ,వెస్ట్ బెంగాల్,పుదుచ్చేరి తదితర రాష్ట్రాల్లో ఎన్నికల అయిపోయిన వెంటనే పెట్రోల్,డీజిల్ ధరలు పెంచుకునేందుకు నరేంద్ర.మోడీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్పులు చేయబోతున్నారని వారు తెలియజేశారు.ఈ సమావేశంలో సి.పి.ఎం నాయకులు ఎం.కర్ణ,కే.వెంకటేశ్వర్లు,సి.నాగన్న ,ఎస్.ఉస్మాన్,పాండు,గోకారి,సాజిదాబి, జయరాన్ని,ఈశ్వరమ్మ, ఉషనమ్మ,లక్ష్మన్న,స్వామి నాయుడు,తదితరులు పాల్గొన్నారు


# త్రిపురాంతకం లో సముద్రాల వెంకటసుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు




**త్రిపురాంతకం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటుచేశారు ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.ఓ, ఎం.పి.డి.ఓ, సి.ఐ, డిప్యూటీ ఎంపీడీవో హాజరయ్యారు. పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని, బాటసారుల మరియు స్థానిక ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘనంగా త్రిపురాంతకం బస్టాండ్ ఆవరణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ విజయ భాస్కర్ ఎం.పి.డి.ఓ నరసింహమూర్తి, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ డిప్యూటీ ఎంపీడీ ఓ ఎం మురళి హాజరై రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో తహసీల్దార్ విజయ భాస్కర్ ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇలాంటి ఏర్పాట్లు చేయాలి" అని పేర్కొన్నారు. ఎం.పి.డి.ఓ చలివేంద్రంలో పరిశుభ్రమైన నీటిని, వీలైతే మజ్జిగను కూడా అందించడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. సి.ఐ (సీఐ) జి. హసన్ మాట్లాడుతూ శాంతిభద్రతలతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి చొరవ తీసుకోవడం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల ముని మల్లికార్జున్ మాట్లాడుతూ, వేసవి ముగిసే వరకు ఈ చలివేంద్రం ద్వారా నిరంతరం చల్లని నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది, పత్రిక విలేకరులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరికీ మజ్జిగ చల్లని త్రాగునీరు పంపిణీ చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రజలకు పెట్రోల్,డీజిల్ కొరత లేకుండా చూడాలి...!!

### సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.హరినాథ్ డిమాండ్...!!




**నందికొట్కూరు ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విసన్నపేటలో పెట్రోల్,డీజిల్ కొరతపై మూసి వేసిన భారత్ పెట్రోల్ బంకు వద్ద సీ.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.హరినాథ్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ కొరత లేదని గోబెల్స్ ప్రచారం చేస్తోందని రైతాంగం ప్రజలు డీజిల్,పెట్రోల్ దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డి.హరినాథ్ ఆరోపించారు.ఇరాన్-అమెరికా యుద్ధంవల్ల భారతదేశానికి నష్టం లేదని విశ్వ గురువుగా చెప్పుకుంటున్న మోడీ ప్రచారం చేశారని గ్యాస్,పెట్రోల్,డీజిల్ కొరత రాష్ట్రంలో లక్షలాదిమంది ప్రజానీకం ఎండలో సైతం బంకుల వద్ద గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని డి.హరినాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.డీజిల్ కొరత ఆసరా చేసుకుని బ్లాక్ మార్కెట్లో ప్రజలను దోచు కుంటున్నారని దుర్గం పుల్లారావు ఆరోపించారు.రవాణా వ్యయం పెరగటంతో నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగిపోతున్నాయని పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు.పెట్రోల్,డీజిల్,గ్యాస్ సత్వరం సరఫరా చేయకపోతే ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలకు ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలు నిరసన తెలియజేస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేముల.బక్కయ్య,కళావతి,భవాని సీతామాలక్ష్మి,చాట్ల.బాబూరావు,భూతం. మారయ్య,పుల్లారావు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో జరుగుతున్న అవకతవకల పై తహాసిల్దార్ కు.బీజేపీ వినతి



**పత్తికొండ ఏప్రిల్ 28 అఖండ భూమి న్యూస్ :**పత్తికొండ మండలంలోని అంగ న్వాడి కేంద్రాలలో జరుగుతున్న అవకత వకలపై విచారణ చేసి తగిన చర్యలు తీ సుకోవాలని బిజెపి పార్టీ మండల అధ్య క్షుడు కరణం నరేష్ ఆధ్వర్యంలో మంగ ళవారం ఎమ్మార్వో వినతి పత్రం సమ ర్పించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ కో కన్వీనర్ నాయుడు మాట్లాడుతూ పత్తి కొండ మండలంలోన,పట్టణంలోని అనే క అంగన్వాడి కేంద్రాలు సరైన విధంగా పనిచేయడం లేదని,అధికారుల పర్య వేక్షణ పూర్తిగా కరువైందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు సమయానికి తె రుచుకోవడం లేదని,టీచర్లు హాజరు కా కపోవడం వల్ల ఆయాలు మాత్రమే సెం టర్లను నడుపుతున్నారని అన్నారు. గ ర్భిణీలు, బాలింతలు మరియు చిన్నా రులకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం సక్ర మంగా అందడం లేదని,రికార్డులు తా రుమారు చేయడం వంటి అక్రమాలు జ రుగుతున్నాయని ఆరోపించారు.కొన్ని కేంద్రాలు కేవలం సరుకుల పంపిణీ సమ యాల్లో మాత్రమే తెరుచుకుంటున్నా యని, పిల్లలకు విద్యా కార్యక్రమాలు సరిగా నిర్వహించడం లేదని తెలిపారు. పౌష్టికాహార నాణ్యతలో కూడా లోపాలు ఉన్నాయని, సూపర్వైజర్లు మరియు సి డిపిఓ పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి మరింత దిగజారుతోందన్నారు. ఈ సమస్యలు చిన్నారుల భవిష్యత్తు తో పాటు గర్భిణీలు,బాలింతల ఆరో గ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నా యని పేర్కొన్నారు.బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బ్రహ్మయ్య మాట్లాడుతూ వెం టనే విచారణ జరిపి నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు గై కొని శాఖపర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి కేంద్రాల్లో సమయ పాలనను కచ్చితంగా అమలు చేయా లని, పౌష్టికాహార పంపిణీ పారదర్శకం గా జరిగేలా చూడాలని కోరారు.లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉన్నతాధి కా రులకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్ర జాస్వామ్యపరమైన ఆందోళనలు చేప డతామని హెచ్చరించారు. దీనిపై స్పం దించిన తాసిల్దార్ అంగన్వాడి సెంటర్ల పర్యటన కచ్చితంగా చేస్తామని అలాం టి వారిపై చర్యలు తీసుకుంటామని అ న్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ భాస్కర్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రవీంద్ర ప్ర ధాన కార్యదర్శి భగవాన్ రావు, మాలేఖ రి వీరేష్, కరణం చంద్రన్న,గోరంట్ల, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు హరీష్ నా యక్,గోవిందు,లక్ష్మీనారాయణ, వీరేశ ప్ప స్వామి, తదితరులు పాల్గొన్నారు

# మామిడి రైతులను ఆదుకోవాలి...?

సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ అఖిల భారత రాష్ట్ర కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్ డిమాండ్....!!

మార్కెఫెడ్ ద్వారా నేరుగా కొనుగోలు చేయాలి....!!

నష్టపోయిన రైతులకు ఎకరాకు 70వేలునష్టపరిహారం ఇవ్వాలి....!!

అఖిల భారత కిసాన్ మహాసభ డిమాండ్...!!




**నందికొట్కూరు ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో విసన్నపేటలో అంబేద్కర్ సెంటర్లో మామిడి రైతులు తాముపండించిన మామిడి పంటకు గిట్టుబాటు ధర లభించనందున కాయలను రోడ్డుపై పోసి నిరసన తెలియజేశారు.మొక్కజొన్న,రైతులు,వరి పండించిన రైతులు,మామిడి రైతులు గిట్టుబాటు ధరలు లేక ప్రభుత్వం నిర్ణయించిన రేటుకే ప్రభుత్వ కొనుగోలు చేసే కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారులు వీరిని దోచు కుంటున్నారని అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్ విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు కేంద్రం మొక్కజొన్న రైతులకి జరిగిన నష్టాన్ని సబ్సిడీ రూపంలో భర్తీ చేయాలని కోరారు అన్నారు.రాష్ట్రంలో డీజిల్ కొరత వల్ల రవాణా వ్యయం పెరిగి మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.రాష్ట్రంలో10 లక్షల 75 వేల ఎకరాలలో మామిడి పంట సాగు అవుతుందని విదేశీ డాలర్లను కూడా కురిపించిందని నూజివీడు మామిడి దేశంలోనే ప్రథమ స్థానాన్ని పొందిందని డి.హరినాథ్ గుర్తు చేశారు.నేడు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక మామిడి తోటలను నరికి వేసే దుస్థితి దాపురించిందన్నారు.మామిడి వల్ల నష్టాలు పాలైన రైతులు పామాయిల్,మొక్కజొన్న,కొబ్బరి తోటలను వేసేస్థితి ఏర్పడిందన్నారు.దేశంలో పేరు ప్రఖ్యాతులు సాధించిన నూజివీడు చిన్న రసానికి పేటెంట్ హక్కు కల్పించాలని డి.హరినాథ్ డిమాండ్ చేశారు.పంటల బీమా పథకంలో మామిడి పంటను చేర్చాలని కోరారు.మామిడి ఎగుమతిలో ఉత్తరప్రదేశ్ ప్రథమ స్థానంలోనూ ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలోనూ ఉన్నాయని డి.హరినాథ్ తెలియజేశారు.మామిడి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.మామిడి సీజన్లో ఉపాధి హామీ పథకాన్ని మామిడి పంటకు అనుసంధానం చేయాలని కోరారు.నూజివీడు నుండి మచిలీపట్నంతరలించిన ఏ.డి ఆఫీసు తిరిగి నూజివీడులో ఏర్పాటు చేయాలి.ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల భారీ నుండి వీరిని కాపాడాలి.ఈ కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.పుల్లారావు,ఏ.ఐ.సీ.సీ.టి.యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేముల.ఐక్కయ్య,అఖిల భారత కిసాన్ మహాసభ జిల్లా నాయకులు భూక్యా హరిచంద్ ఐఫ్వా రాష్ట్ర నేతలు పీ.కళావతి,భవాని,మేకల.కుమారి,చాట్ల బాబూరావు,భూతం.మారయ్య,పి.గోవిందు,జీ.మారయ్య,రామకృష్ణ చిట్టి పాటీ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## బంకా కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సురేష్



**పుల్లలచెరువు, ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బంకా శ్రీనివాసరావు కుటుంబాన్ని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మంగళవారం నాడు పరామర్శించారు. శ్రీనివాసరావు మాతృమూర్తి బంకా గురవమ్మ గుండెపోటుతో సోమవారం మృతి చెందడం జరిగింది. మరణవార్త తెలుసుకున్న సురేష్ మంగళవారం గురవమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షులు. లింగంగుంట్ల రాములు, వైఎస్ఆర్సిపి నాయకులు మల్లెల వెంకటరెడ్డి, దగ్గుల కాశిరెడ్డి, ఎర్ర గురవయ్య,జిల్లా సీనియర్ రిపోర్టర్లు మూల అల్లూరిరెడ్డి, ఎన్ వి రమణ, గోపవరపు గురునాథం, మరియు పలువురు విలేకరులు, వై ఎస్ ఆర్ సి పి నాయకులు పాల్గొన్నారు.

## సివి రామన్ ప్రతిభ అవార్డు అందుకున్న వంటల అమరేశ్వరి



**మాచవరం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో ాయిూాౌా ఆధ్వర్యంలో దాచేపల్లి పట్టణానికి చెందిన వంటల అమరేశ్వరికి సివి రామన్ ప్రతిభ అవార్డును అందజేశారు. ప్రస్తుతం అమరేశ్వరి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు ఈమె నానో పౌడర్స్ మరియు ఫోటో క్యాప్లింగ్ దిగ్రేడేషన్ ఆఫ్ డైస్పై పిహెచ్డి చేసి పరిశోధనలతో పాటు ఫిజిక్స్ క్రియేటివ్ అకాడమీ ద్వారా విద్యార్థులకు బోధన అందిస్తూ రెండు రంగాల్లోనూ ప్రతిభ కనబరిచారు అన్నారు ఆమె చేసిన కృషికి గుర్తింపు గానే సి.వి.రామన్ ప్రతిభ అవార్డు లభించిందని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు ఈ సందర్భంగా ఈ అవార్డును మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా అమరేశ్వరికి అందజేశారు ఈ కార్యక్రమంలో సూర్యరావు అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు అవార్డులు అందజేశారు ఆమె సాధనకు గైడ్ ప్రొఫెసర్ సంధ్య కోల్ సహ పరిశోధనలు మరియు కుటుంబ సభ్యులు అమరేశ్వరుని అభినందించారు

## ఆంధ్ర శబరిమలై లో ఆధ్యాత్మిక సరదా సంబరాల్లో మహిళలు సందడి



**శంఖవరం, ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలం సిద్దివారిపాలెం గ్రామంలో గల ఆంధ్రా శబరిమలలో ఆలయ చైర్మన్ కుసుమంచి సత్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక సరదా సంబరాలు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సంబరాలకు విశాఖ, కాకినాడ, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి సుమారు 130 మంది మహిళలు ఆధ్యాత్మిక సరదా సంబరాలలో పాల్గొన్నారు. తొలుతుగా శ్రీనివాసరావు గురుస్వామి మహిళల చేత అయ్యప్ప స్వామి మూల విరాట్ కు అభిషేకాలు, లక్ష్మీదేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సత్య శ్రీనివాసరావ దంపతులు మహిళల చేత భక్తి, ఉత్సాహం, ఆనందం సాంప్రదాయాల సమ్మేళనంతో కూడిన పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. సుమారు 100 మంది మహిళలు విజేతలుగా నిలిచారు, వారికి శ్రీనివాసరావు గురుస్వామి బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు భోజన సదుపాయాలు కల్పించి, వారికి చీరలు, చలిమిడి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు కుసుమంచి సత్య శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను అభినందించారు.

## ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యను తీవ్రంగా ఖండించిన జర్నలిస్టు సంఘాలు

ఏపీయూడబ్ల్యూజే, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం




**చిలకలూరిపేట ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** చిత్తూరు జిల్లా వి.కోట మండల ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కిరాతక దాడిని, ఆయన హత్యను నిరసిస్తూ చిలకలూరిపేటలో పాత్రికేయ సంఘాలు గళమెత్తాయి. ఏపీయూడబ్ల్యూజే, ఏపీఈఎంజేఏ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్కు వినతిపత్రం అందజేశారు.మంగళవారం ఉదయం వాకింగ్కు వెళ్లి వస్తున్న జగన్మోహన్ రెడ్డిని దుండగులు వేటకొడవళ్లతో వెంటాడి అత్యంత హేయంగా హత్య చేయడంపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా శ్రీగంధం చెట్ల అక్రమ రవాణాపై ఆయన రాసిన వార్తలే ఈ హత్యకు ప్రేరణగా నిలిచాయని, వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న పాత్రికేయుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు వంటివని నాయకులు మండిపడ్డారు. నిందితులను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని, అలాగే జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు, సీనియర్ పాత్రికేయులు బాబ్జి మాస్టర్, పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఉప్పాల సుభాని, కార్యదర్శి ఎస్.డి సిద్దిక్, జిల్లా ఈసీ మెంబర్ ఎన్.వి.ఎస్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు ఆలపాటి ఆంజనేయులు, కొప్పుల కళ్యాణ్ చక్రవర్తి, కొండపాటి రమేష్, పెనుమళ్ళ మనోహర్, యాసం రవి కిరణ్, శివన్నారాయణ, నరసింహల శ్రీకాంత్, వీరేంద్ర, మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ విద్యద్వారా విజ్ఞానాన్ని భవిష్యత్తును విద్యతోనే సాధ్యం

మార్కాపురం జిల్లా కోర్టు న్యాయవాది నేనావత్. అశోక్ నాయక్



**మార్కాపురం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** విద్యద్వారా విజ్ఞానాన్ని పొందాలని, ఉన్నతమైన భవిష్యత్తు విద్య ద్వారానే సాధ్యమని మార్కాపురం జిల్లా కోర్టు న్యాయవాది నేనావత్. అశోక్ నాయక్ విద్యార్థులకు సూచించారు. వై. పాలెంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఆయన చదువు ప్రాముఖ్యత, చట్టాలపై అవగాహన కల్పించారు. వేసవి సెలవుల్లో బయట తిరగకుండా,బహిరంగ చెరువులు నీటి కుంటలకు ఈతలకు వెళ్ళకుండా ఉండాలి. మండుటెండలు ఎక్కువ ఉండటం వలన కూల్ డ్రింక్స్, శీతల పానీయాలు కాకుండా మజ్జిగ నిమ్మరసం ఒంటవి తాగుతూ జాగ్రత్త గా ఆరోగ్యం కాపాడుకోవాలి అని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.

## గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోండి

మాచవరం గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులు. సుజాత



**మాచవరం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మాచవరం శాఖ గ్రంధాలయం లైబ్రరీ ఎన్ సుజాత అన్నారు. జిల్లా గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం మాచవరం శాఖ గ్రంధాలయంలో సమ్మర్ క్యాంపు లను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు ఈ సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్ని పాఠశాలల విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు వార్తా పత్రికలు వివిధ నాయకులకు సంబంధించిన చరిత్రలను చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యాలను తీర్చడమే మా లక్ష్యం-మున్సిపల్ కమిషనర్...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సౌకర్యాలను తీర్చడమే మా లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి అన్నారు.మంగళవారం రోజు శానిటేషన్ భాగంగా మున్సిపల్ కమిషనర్ సుబ్బారావు పేట కాలేజీ రోడ్డు సాయిబాబా పేట కే.జీ రోడ్డులో శానిటేషన్,స్ట్రీట్ లైటింగ్ ఙవాటర్ సప్లై,మరియు స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్బ్యాక్ సర్వే ను కాలనీ నివాసులకు వివరిస్తూ అవగాహన కల్పించారు.అక్కడ వున్నా సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి క్లియర్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కావూరులో ప్రముఖ రంగస్థల కళాకారుడు కావూరు సత్యనారాయణకు ఘన సన్మానం



**చెరుకుపల్లి, ఏప్రిల్ 28 ( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి సిహెచ్ రాంబాబు, అఖండ భూమి న్యూస్ ):** మండల పరిధిలోని కావూరు గ్రామమాంలోని కావూరి సత్యనారాయణ నాటకరంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న కావూరు ముద్దుబిడ్డ, ప్రముఖ కళాకారుడు శ్రీ కావూరు సత్యనారాయణను కావూరు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయనను శాలువా కప్పి, పూలమాలలతో గౌరవించి, నాటకరంగానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు శ్రీ తుమ్మల రామనాధ్ బాబు, శ్రీ సుఖవాసి వాసు, శ్రీ తమ్మల సుబ్బారావు, శ్రీ వడ్లమూడి సత్యనారాయణ, శ్రీ పావులూరి శ్రీధర్ బాబు, శ్రీ నాగళ్ళ శ్రీహరి, శ్రీ ఎం. ఆంజనేయుడు, శ్రీ వీరస్వామి రెడ్డి, శ్రీ నాగళ్ళ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ.. నాటకరంగం ప్రాభవాన్ని కాపాడటంలో సత్యనారాయణ చేస్తున్న కృషి అభినందనీయమని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్యనారాయణను అభినందించారు.

## కాపునాడు హిందూపురం పట్టణ అధ్యక్షునిగా బలిజ విశ్వనాథ్



**హిందూపురం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** కాపునాడు హిందూపురం పట్టణ అధ్యక్షునిగా బలిజ విశ్వనాథ్ ను నియమిస్తూ కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ గారు కాపునాడు హిందూపురం నియోజకవర్గం అధ్యక్షులు ా= మహేష్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా బలిజ విశ్వనాథ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బలిజలకు అధిక సీట్లకు కృషి చేస్తానని వారందరి గెలిపించుకుంటామని శ్రీకృష్ణదేవరాయల జయంతి ప్రభుత్వం నిర్వహించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేద విద్యార్థుల చదువు కోసం ఆదుకుంటామని బలిజల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన హిందూపురం బలిజ బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెట్రోలు డీజిల్ కొరత ఉందని వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే తప్పుడు సమాచారం నమ్మవద్దు ఆందోళన వద్దు

ఎంపీడీవో ఎం, సత్య శ్రీనివాస్




**ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** పెట్రోల్ డీజిల్ కొరత ఉందని వాట్సాప్ గ్రూపులో వస్తున్న తప్పుడు మెసేజ్లను నమ్మవద్దని ఆందోళన వద్దని ఎంపీడీవో ఎం, సత్య శ్రీనివాస్ అన్నారు మంగళవారం నాతవరం మండలంలో గల ఐదు పెట్రోలు బంకులను ఎంపీడీవో సందర్శించారు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన నాతవరం శ్రీ లక్ష్మీనరసింహ ఫిల్లింగ్ స్టేషన్లో వినియోగదారులతో స్వయంగా మాట్లాడి మీకు ఎక్కడైనా ఇబ్బంది వస్తుందా పెట్రోల్ డీజిల్ కొరత ఉందా అని ఆటో ద్విచక్ర వాహనాల వినియోగదారులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతానికి నాతవరం మండలంలో 5 పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ డీజిల్ కొరత లేదని తెలిపారు శ్రీ లక్ష్మీ నరసింహ ఫిల్లింగ్ స్టేషన్ సూపర్వైజర్ స్వామిని ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ డీజిల్ ఇబ్బంది లేకుండా చూడాలని ఎంపీడీవో సూచించారు

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణమ్మ డొక్కాసీతమ్మ వారి వర్ధంతి సందర్భంగా అన్నదానం






**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ గారి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వివిధ వృద్ధాశ్రమాల్లో నారాయణ సేవ (అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమార్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో డొక్కా సీతమ్మ గారు అని ఒక మహాతల్లి ఉండేవారనీ ఆవిడ గొప్ప నిరతాన్నదాత. వచ్చిన వాళ్లకి లేదనకుండా అన్నం పెట్టేవారనీ, ఒక మనిషి నిస్వార్థముగా, ధృడ సంకల్పం తో, పట్టుదలతో లక్ష్య సిద్ధి కోసం పాటుపడితే, వారు ఎంత ఎత్తుకైనాఎదుగుతారనీ, వారిని దైవం కూడా నిరంతరం కాపాడుతారనీ. డొక్కా సీతమ్మ గారి జీవితమే దీనికి నిదర్శనం అని,కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పెట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. ఆవిడ స్ఫూర్తిగా తీసుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా నిరంతరము నారాయణ సేవ (అన్నదానం) కార్యక్రమాన్ని చేస్తూ ఎంతో మందికి ఆకలి తీర్చమని ఇప్పటివరకు దాదాపు దాదా 85 లక్షల మంది పైగా పేద ప్రజలకు ఆకలి తీర్చమని ఆయన అన్నారు. ఆంధ్రుల అన్నపూర్ణమ్మ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి వర్ధంతి సందర్భంగా వారికి సాయి ట్రస్ట్ తరపున నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర ,నరేష్ , విజయభాస్కర్ ,రాజు ,ఫణి తదితరులు పాల్గొన్నారు

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఇంధన కొరతపై ఆందోళన వ్యక్తం చేసిన ముద్రగడ గిరిబాబు

--ప్రక్క రాష్ట్రాల్లో లేని సంక్షోభం ఏపీలోనే ఎందుకు..?

-- కోతల సమయంలో డీజిల్ దొరక్క రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

-- ఇంధన కొరతలేదని ప్రభుత్వం చెబుతుంటే నో స్టాక్ బోర్డులు ఎందుకు దర్శనమిస్తున్నాయి?

-- ఆటో డ్రైవర్ల జీవనోపాధి కూడా ఇబ్బందిగా ఉంది

-- నియోజకవర్గంలో మూతబడ్డ 90 శాతం బంకులు

-- సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని ఇంధన సరఫరా చేయాలని లేఖలో డిమాండ్

-- వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఇంధన కొరతపై ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ముద్రగడ గిరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రవ్యాప్తంగా డీజిల్,పెట్రోల్,వంట గ్యాస్ కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.పెట్రోల్ బంకుల వద్ద గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొన్నప్పటికీ ప్రభుత్వం పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమైందని విమర్శించారు.తెలంగాణ,ఒడిశా,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల్లో ఇంధనం సమృద్ధిగా లభిస్తుండగా,ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఈ సంక్షోభం ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు."ఇంధన కొరత లేదని ప్రభుత్వం చెబుతుంటే, ప్రజలు ఎందుకు 'నో స్టాక్' బోర్డులు చూస్తున్నారు?" అని ప్రశ్నించారు.వ్యవసాయ పనులు ఊపందుకున్న ఈ సమయంలో రైతులకు ఇంధనం అత్యవసరమని,కోత యంత్రాలు రవాణా కోసం సరిపడా డీజిల్ అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఆటో డ్రైవర్లు కూడా తక్కువ ఇంధనంతో రోజువారీ జీవనోపాధి సాగించడం కష్టంగా మారిందన్నారు.నియోజకవర్గంలో సుమారు 90 శాతం పెట్రోల్ బంకులు మూతపడిన పరిస్థితి ఉందని,అత్యవసర అవసరాల కోసం కూడా ప్రజలు ఇంధనం పొందలేక అల్లాడుతున్నారని చెప్పారు.పెళ్లిళ్ల సీజన్‌లో జనరేటర్లకు డీజిల్ దొరకక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఉదాహరణగా వివరించారు.ఇంధన కొరతకు ప్రభుత్వం ఇరాన్ యుద్ధం,సోషల్ మీడియా ప్రచారం వంటి కారణాలు చూపడాన్ని గిరిబాబు ఖండించారు.ఇవి అసలు సమస్యను దాచే ప్రయత్నాలేనని విమర్శించారు.పెరుగుతున్న ధరలు ఇప్పటికే ప్రజలపై భారం మోపుతున్నాయని,పరిస్థితి అదుపులోకి తీసుకురాకపోతే మరింత తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే జోక్యం చేసుకుని ఇంధన సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని వైఎస్సార్సీపీ తరఫున గట్టిగా ఆయన డిమాండ్ చేశారు.

# మే డే కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై పో రాటాలకు సిద్ధంకండి.సిఐటియు మండ ల కార్యదర్శి ఎం. రవిచంద్ర





**పత్తికొండ ఏప్రిల్ 28 అఖండ భూమి న్యూస్:**కార్మిక వ్యతిరేక విధానాలు అవ లంబిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని మంగళవారం పత్తికొండ పట్టణంలోని స్థానిక ముక్కెల్ల.మారెళ్ళ ఆర్ఎస్ పెండేకల్ ఆటో వర్కర్స్ యూ నియన్ నాయకులకుసిఐటియు మండ ల కార్యదర్శి ఎం రవిచంద్ర పిలుపుని చ్చారు.మే డే సందర్భంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో భాగంగా ముక్కెళ్ల మారెళ్ళ ఆర్ఎస్ పెండేకల్ ఆటో కార్మి కుల అడ్డ దగ్గర ఆటో కార్మికులతో స మావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ఆటో కార్మిక సంఘం నాయకులు జ యప్రకాష్ అధ్యక్షతన వహించగా ము ఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మా ట్లాడుతూ మేడే రోజున కార్మికులు ఐక్య తను చాటుకోవాలని మేడే ప్రాముఖ్య తను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పత్తికొండ పట్టణంలో మేడే రోజున జరిగే ర్యాలీ బహిరంగ సభలో పాల్గొని మేడే కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయ న తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అవలంబి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్లో ము ఖ్యంగా నాలుగు లేబర్ కోడ్ల విధానం పై ప్రతి ఒక్క కార్మికుడు తెలుసుకోవాలని ఈ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మి కులు బహిరంగ సభల్లో పూర్తిగా అర్థమ య్యే విధంగా వక్తలు తెలియపరుస్తార ని ఈ విధానాలు తెలియక కార్మికులు ప్రభుత్వాల మాటలకు మోసపోతున్నా రని కార్మికులు కేవలం సంఘాలకే పరి మితం కాకుండా ఆ సంఘాలను ఓటు గా మలుచుకునే విధంగా తయారు కా వాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కార్మి కులు కర్షకులు గ్రామపంచాయతీ ఎన్ని కల్లో వార్డు మెంబర్లగా సర్పంచులుగా నిలబడి వారి బలాన్ని నిరూపించుకునే రోజులు ఆసన్నమయ్యాయని దీనికి ప్ర తి ఒక్క కార్మికుడు సంసిద్ధంగా ఉండాల ని ప్రజా క్షేత్రంలో కూడా ఎర్రజెండాను రె పరెపలాదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు డి గోపాల్,ఆటోకార్మిక సం ఘం నాయకులు రఘు,రామకృష్ణ, తది తరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జర్నలిస్టు హత్యపై చింతూరులో కొవ్వొత్తుల నిరసన

నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుల డిమాండ్



**చింతూరు, ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** చిత్తూరు జిల్లాలో ఆంధ్రజ్యోతి విలేకరిని దారుణంగా హతమార్చిన ఘటనపై చింతూరు ప్రాంత జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ చింతూరు డివిజన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, మన్యం రిపోర్టర్ సత్యా యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుపై జరిగిన హత్య ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే ఘటన అని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృత జర్నలిస్టు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే పాత్రికేయుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని వారు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చింతూరు డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, డివిజన్ నాయకులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొని మృత విలేకరికి నివాళులర్పించారు.

## కొత్తపాలెంలో ముగిసిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు



**మాచవరం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో గంగా పార్వతీ సమేత నీలకంటేశ్వర స్వామి వారి 21వ కళ్యాణ మహోత్సవ వేడుకలు పురస్కరించుకొని నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ముగిసాయి గత ఐదు రోజులుగా పాల పండ్లు ,జతపండ్లు సేద్యం, ఆరు పండ్ల విభాగంలో పోటీలు రసవత్తరంగా కొనసాగాయి ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ఎడ్ల జతల యజమానులకు దేవస్థాన కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు అలాగే ఈ ఎడ్ల పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు షీల్డు దేవస్థాన కమిటీ అందజేశారు.

## నూతన దంపతులకు "అరంధతీ" దర్శణం

అమ్మవారికి ప్రవేశ స్థాలీపాక హోమం





**అన్నవరం (శంఖవరం) ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవారికి మంగళవారం రాత్రి పండితులు అరుంధతీ నక్షత్ర దర్శణం వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి శుభ పరిణయంతో ఒక్కటైన ఈ జంటకు ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం అర్చక స్వాములు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఎత్తుకొని అదిగదిగో అరుంధతీ అంటూ అరుంధతీ నక్షత్రాన్ని చూపించారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు కోట సుబ్బయ్య, అర్చకులు దత్తాత్రేయ శర్మ, ప్రయాగ రాంబాబు కళ్యాణ బ్రహ్మ చామర్తి కన్నబాబు, పాలంకి పట్టాభి, అంగర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రవేశ స్థాలీపాక హోమం

దివ్య కళ్యాణ కార్యక్రమం ముగిసాక అమ్మవారు పుట్టింటి నుండి మెట్టింటికి అడుగుపెట్టే క్రమంలో నిర్వహించే ప్రవేశ స్థాలీపాక హోమం రత్నగిరిపై దర్బారు మండపంలో పండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, నీరాజన మంత్రపుష్పములు, మహాదాశీర్వచనం, మండపారాధణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మెట్టింట అమ్మవారు వారి కీర్తి, ప్రతిష్టలు మరింత పెంచి, గౌరవ మర్యాదలు కాపాడి, సుభిక్షంగా ఉండాలనే సత్సంకల్పంతో ఈ హోమం నిర్వహించడం జరుగిందని పండితులు తెలియజేసారు.

## బంకా కుటుంబాన్ని పరామర్శించిన గూడూరి ఎరిక్షన్ బాబు



**పుల్లలచెరువు, ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బంకా శ్రీనివాసరావు కుటుంబాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మంగళవారం నాడు పరామర్శించారు. శ్రీనివాసరావు మాతృమూర్తి బంకా గురవమ్మ గుండెపోటుతో సోమవారం మృతి చెందడం జరిగింది. మరణవార్త తెలుసుకున్న ఎరిక్షన్ బాబు మంగళవారం గురవమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మండల టిడిపి మాజీ కన్వీనర్ లు పయ్యావుల ప్రసాదరావు, మేడికొండ లక్ష్మణరావు, మండల టీడీపీ నాయకులు బి వి సుబ్బారెడ్డి, ఉప్పల హనుమంతరావు, కాయకోకుల ఇదెమ్మ, మేడికొండ లక్ష్మణ, బడిపాటి ఆంజనేయులు, చిరదల రవి, గర్నెపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేమవరంలో వైభవంగా గంగమ్మ తల్లి జాతర



**మాచవరం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం వేమవరం గ్రామంలో గంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అందరూ కలిసి గత 24 సంవత్సరాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వేలాదిమందికి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంగాభవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ గంగమ్మ జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోని పోతురాజు గర్భాలయంలోని గంగమ్మ తల్లిని ప్రత్యేకంగా నూతన వస్త్రాలతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు గ్రామంలో తిరునాళ్ల వాతావరణం నెలకొంది

## పిన్నెల్లిలో అంకమ్మ తల్లి నూతన దేవాలయం ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం



**మాచవరం ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామాల్లో బుధవారం అంకమ్మ తల్లి నూతన దేవాలయం మరియు అంకమ్మ తల్లి, పోతురాజుల విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు రాణి రెడ్డి మంగళవారం తెలిపారు. గత రెండు రోజులుగా ఆలయ ప్రాంగణంలో యాగశాలలు ఏర్పాటు చేసి కలిసా పూజలు హోమగుండ పూజలు గణపతి హోమాలు నిర్వహించారు బుధవారం ఉదయం 10 గంటలకు విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు ఈ సందర్భంగా వచ్చిన వేలాదిమంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అలాగే నూతన దేవాలయం ప్రతిష్ట కావడంతో గ్రామంలోని ప్రతి ఇంట ఆడపడుచులు వడికట్టు బియ్యం పోసి చీరలు పసుపు కుంకం అందజేస్తారన్నారు

## బాల్య వివాహాలపై కళాజాత





**జి మాడుగుల ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** బాల్య వివాహాలపై అవగాహన కల్పించే కళాజాత కార్యక్రమం సిడిపిఓ, బాలచంద్ర మణిదేవి ఆధ్వర్యంలో నేరేడువలస గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిమాడుగుల ఐసిడిఎస్, సిడిపిఓ బాలచంద్ర మణిదేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్థాలు, యుక్త వయసులో గర్భం దాల్చడం, రక్తహీనత, పౌష్టికాహార లోపంపై కళాజాత కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియపరచాలనే ఉద్దేశంతో నేరేడువలస గ్రామంలో కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రహ్మారెడ్డి వాహనశ్రేణిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా : ప్రత్తిపాటి

ప్రజాస్వామ్యంలో హింసాత్మక చర్యల్ని ప్రజలు హర్షించరనే వాస్తవాన్ని వైసీపీ గ్రహించాలి



**చిలకలూరిపేట ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):**" మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వాహనశ్రేణిపై వైసీపీ కార్యకర్త బీరుసీసాతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నాడు అన్న అక్కసు, ద్వేషంతోనే వైసీపీ మూకలు టీడీపీ ఎమ్మెల్యేపై దాడికి యత్నించాయి. మిట్టగుడిపాడుకు చెందిన షేక్ సైదా దుడుకు చర్య ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ప్రజా ప్రతినిధిని లక్ష్యంగా చేసుకొని, ఉద్దేశపూర్వకంగానే సైదా సీసా విసిరి ఉంటే, అతను కచ్చితంగా శిక్షార్హుడే . వైసీపీ శ్రేణులు ఈ విధమైన చర్యలతో ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించి, తమ రాజకీయ కుట్రలు అమలుచేయాలనే ఆలోచనలు చేస్తుంటే కూటమి ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం చూస్తూ ఊరుకోవు. దాడులు, దుశ్చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తాయి. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనల్ని ప్రజలు హర్షిస్తారు కానీ, హింసాత్మక విధానాల్ని కాదనే వాస్తవాన్ని వైసీపీ శ్రేణులు గ్రహించాలి." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.

## దుర్గాసోము చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం: జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్









**కాకినాడ ఏప్రిల్ 28 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ నగరంలోని ప్రగోడా స్కూల్ నందు దుర్గా సోము ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు ప్రత్యేక నడక బూట్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ గారు లబ్ధిదారులకు నడక బూట్లను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి ప్రొఫెషనల్ రింగ్ అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, "జన్మతః లేదా ప్రమాదవశాత్తు నడవలేని స్థితిలో ఉన్న చిన్నారులకు ఈ ప్రత్యేక బూట్లు ఎంతో ఉపయోగపడతాయి. వీటిని ధరించడం ద్వారా పిల్లలు క్రమంగా నడక నేర్చుకుని, భవిష్యత్తులో ఎవరి సహాయం లేకుండా స్వతంత్రంగా జీవించగలుగుతారు" అని అన్నారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగ చిన్నారులను గుర్తించి, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఇలాంటి వినూత్న సేవా కార్యక్రమాలు చేపడుతున్న దుర్గా సోము ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు దుర్గా సోము ప్రసాద్ గారి సేవా దృక్పథం ఎంతోమందికి ఆదర్శమని, ఈ సేవలు మరింత మందికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చొప్పెల్లలో ఘనంగా జరిగిన శ్రీ మదన గోపాల స్వామివారి కళ్యాణం





**ఆలమూరు,ఏప్రియల్ 28(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామం మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాల స్వామివారి వార్షిక దివ్య కళ్యాణం వైశాఖ శుద్ధ ఏకాదశి మహా పర్వదినం సోమవారం ఎంతో ఘనంగా ఆలయ అర్చకులు ఏడిద సూర్యగోపాలాచార్యులు ఆధ్వర్యంలో బ్రహ్మత్వం సూర్యనారాయణ చార్యులు సమక్షంలో కమనీయంగా స్వామివారి కళ్యాణం జరిగినది. మదన గోపాల స్వామివారి ఆలయాన్ని, స్వామి అమ్మ వార్లను వివిధ రకాల పూలదండలతోను, పూలతో ను ప్రత్యేకంగా అలంకరిం చారు. సోమవారం రాత్రి జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ఆలయ ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ సభ్యులు,నాయకులు,పెద్దలు,గ్రామస్థులు, స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎంతో రమణీయంగా జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కనులారా చూసి తరించిన భక్తులకు ఆలయ కార్యనిర్వాహణాధికారి మద్దూరి శివరామకృష్ణ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామివారి కళ్యాణానికి వచ్చిన భక్తులు కళ్యాణం అనంతరం స్వామివారిని దర్శించుకుని, ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు తీసుకుని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ ఆలయం చుట్టు 11 ప్రదిక్షణలు చేస్తు మదన గోపాల స్వామివారిని స్తుతిస్తూ మదన గోపాల స్వామివారి స్తోత్రం పటిస్తె మంచి జరుగుతుందని పురాణాలు చెపుతున్నాయి.

## ఒక్క ప్రమాదం రూ. 12వందల కోట్ల బీమా భారం..
# విలవిలలాడుతున్న ఇన్సూరెన్స్ కంపెనీలు



ఒక్క ప్రమాదం 12వందల కోట్ల రూపాయల బీమా క్లెయిమ్‌లకు దారితీయనుంది. నిన్న అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా బోయింగ్ 787డ్రీమ్ లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కూలిపోయిన ఘటనలో 241 మంది మృత్యువాత పడ్డారు. మృతులకు సంబంధించి బీమా క్లెయిమ్స్ చెల్లింపులు ఇన్సూరెన్స్ కంపెనీలపై భారంగా పరిణమించనున్నాయి. ఈ భారం భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీలపై పరిమితంగా ఉండవచ్చు.. యూకే రీఇన్సూరెన్స్ కంపెనీలపై అధిక భారం పడనుంది. 1999లో జరిగిన మాంట్రియల్ కన్వెన్షన్ ప్రకారం, విమాన ప్రయాణీకుల మరణం లేదా గాయం వల్ల కలిగే నష్టానికి అన్ని విమానయాన సంస్థలు ఖచ్చితంగా బాధ్యత వహిస్తాయి. ఫ్లైట్ నష్టం, ప్యాసింజర్, థర్డ్-పార్టీ చెల్లింపులు గ్లోబల్ ఏవియేషన్ ఇన్సూరెన్స్ సెక్టర్‌పై తీవ్రమైన ప్రభావం చూపనుంది. ఎయిర్ ఇండియా ఫ్లైట్ ప్రమాదంలో భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీలు, గ్లోబల్ ఇన్సూరెన్స్ కంపెనీలు 120 మిలియన్ డాలర్ల- 150 మిలియన్ డాలర్ల వరకు మన కరెన్సీలో వెయ్యి నుంచి 12వందల కోట్ల రూపాయాలు క్లెయిమ్‌లు ఎదుర్కొననున్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రమాదంలో ధ్వంసమైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం విలువ 75 మిలియన్ డాలర్ల నుంచి 85 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. ఏవియేషన్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి విమానం మొత్తం నష్టం విలువకు క్లెయిమ్ చేస్తే, అంతే మొత్తం ఇవ్వాల్సి ఉంటుంది. ఇక ప్రమాదంలో చనిపోయిన ప్రతీ ఒక్క ప్రయాణికుడి కుటుంబానికి చెల్లించాల్సిన కోటి రూపాయలు అదనం. ఈ విధంగా ప్రయాణికుల కుటుంబాలకు చెల్లించాల్సిన మొత్తం రూ. 240 కోట్లు అదనంగా ఉంటుంది. విమాన నష్టం, ప్రయాణికులు ఇన్సూరెన్స్ అన్నీ కలిపితే 12వందల కోట్ల భారం తప్పందటున్నారు నిపుణులు.

## ఖర్చే లేకుండా బ్యాంకు ఖాతా..
# ఆ సర్వీసులన్నీ ఫ్రీ..!




భారతదేశంలో బ్యాంకింగ్ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. దేశంలో జనాభా సంఖ్యకు అనుగుణంగా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నగదు బదిలీ సంక్షేమ పథకాలు కూడా బ్యాంకుల ద్వారా అందిస్తున్నాయి. అయితే బ్యాంకు ఖాతా నిర్వహణ అనేది ఖర్చుతో కూడకున్నది. అయితే ఎలాంటి ఖర్చు లేకుండా బ్యాంకు ఖాతా ఎలా పొందాలో? తెలుసుకుందాం. బ్యాంక్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోతే జరిమానా విధించడం అనేది పరిపాటిగా మారింది. అయితే జీరో-బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా తీసుకుంటే ఎలాంటి జరిమానాలు ఉండవని నిపుణులు చెబుతున్నారు. జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా మీ ఖాతాను ఎటువంటి తప్పనిసరి కనీస బ్యాలెన్స్ లేకుండా ఎటువంటి జరిమానా రుసుము లేకుండా నిర్వహించడానికి మిమ్మల్ని అనుమతిస్తుందని వివరిస్తున్నారు. ఈ ఖాతాలు ఉచిత డెబిట్ కార్డులతో పాటు ఉపసంహరణలు, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు ఆన్‌లైన్ డబ్బు బదిలీలు వంటి ముఖ్యమైన బ్యాంకింగ్ ప్రయోజనాలను అందిస్తాయని పేర్కొంటున్నారు. ఖాతాలో కనీస నగదు లేకపోయినా సాధారణ పొదుపు ఖాతాలు అందించే సేవలను ఆశ్వాదించవచ్చు. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం ఇలాంటి ఖాతాలను అధికారికంగా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలు అని పిలుస్తారు. భారతదేశంలోని అనేక అగ్ర బ్యాంకులు ఈ ఖాతాలను అందిస్తున్నాయి. అయితే ఈ ఖాతాల పరిమితుల గురించి తెలుసుకోవడం ముఖ్యం. చాలా బ్యాంకులు పరిమిత సంఖ్యలో ఉచిత లావాదేవీలను అనుమతిస్తాయి. సాధారణంగా నెలలో నాలుగు వరకు ఉండవచ్చు. ఈ పరిమితిని దాటిన తర్వాత బ్యాంక్ మీ జీరో బ్యాలెన్స్ ఖాతాను సాధారణ పొదుపు ఖాతాగా మార్చవచ్చు. దీనికి కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించడం అవసరం అవతుంది.

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా

ఏటీటం ద్వారా లేదా బ్యాంకు శాఖలో ఉచితంగా నగదు ఉపసంహరణలు చేయవచ్చు. నెఫ్ట్, ఆర్టీజీఎస్ వంటి ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాల ద్వారా డబ్బును స్వీకరించడానికి ఎలాంటి ఛార్జీలు వర్తించవు. ప్రాథమిక రూపే ఏటీటం -కమ్-డెబిట్ కార్డ్ ఉచితంగా అందిస్తారు. వార్షిక నిర్వహణ రుసుము ఉండదు. ఖాతాల్లో గరిష్టంగా అనుమతించదగిన బ్యాలెన్స్ రూ. 50,000 వరకు ఉంటుంది. నెలకు నాలుగు ఉపసంహరణలు మాత్రమే అనుమతి ఉంటుంది.

### ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఫ్యూచర్ ఫస్ట్ సేవింగ్స్ ఖాతా

భారతదేశంలోని ఎంపిక చేసిన ప్రముఖ సంస్థల నుంచి గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అందుబాటులో ఉంది. ఉచిత నిధుల బదిలీలు, నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్, ఏటీటం వినియోగం, నగదు డిపాజిట్లు/ఉపసంహరణలు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. అన్ని బ్యాంకుల్లో అపరిమిత ఏటీఎం లావాదేవీలు చేయవచ్చు. ఆహారం, ప్రయాణం, షాపింగ్‌పై ప్రత్యేకమైన డీల్‌లను అందించే వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డ్‌తో వస్తుంది. 35 లక్షల వ్యక్తిగత ప్రమాద కవర్ మరియు 1 కోటి రూపాయల విమాన ప్రమాద బీమాను అందిస్తుంది.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు

బేసిక్ ఖాతా దర్వా సేఫ్ డిపాజిట్ లాకర్ సౌకర్యాన్ని పొందే అవకాశం. ఫ్రీ పాస్‌బుక్ సర్వీసుతో పాటు ఏటీఎంలలో ఉచిత నగదు డిపాజిట్లతో పాటు విత్‌డ్రా సేవలు రుపే డెబిట్ కార్డు సేవలు నెలకు 4 వరకు ఉచిత ఉపసంహరణలు, వీటిలో ఏటీఎం లావాదేవీలు, ఆర్టీజీఎస్, నెఫ్ట్, ఐఎంపీఎస్, బ్రాంచ్ ఉపసంహరణలు, నిధుల బదిలీలు, స్టాండింగ్ సూచనలు, ఈఎంఐలు, పీఓఎస్ చెల్లింపులు ఉన్నాయి.

### యాక్సిస్ బ్యాంక్ బేసిక్ సేవింగ్స్ ఖాతా

రూపే డెబిట్ కార్డ్ ఉచితంగా జారీ చేస్తారు. రోజువారీ ఏటీఎం విత్‌డ్రా పరిమితి రూ. 40,000, షాపింగ్ పరిమితి రూ. 1,00,000గా ఉంది. ఉచిత పాస్‌బుక్, నెలవారీ ఇ-స్టేట్‌మెంట్‌లు, ఎస్ఎంఎస్ అలెర్ట్స్ మీకు అనుకూలమైన సమయంలో ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ సేవలను ఆశ్వాదించవచ్చు. అలాగే నగదు డిపాజిట్లపై ఎటువంటి ఛార్జీలు ఉండవు.

## ఐటీ రిటర్న్స్ దాఖలు చేయలేదా?
# ఆ నష్టాలు తప్పవంతే..!




దేశాభివృద్ధికి ఆదాయపు పన్ను చెల్లింపులు చాలా కీలకం. ఇది ప్రభుత్వానికి ప్రాథమిక ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ నిధులను జీతాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు, రక్షణ, ఇతర ప్రయోజనాల కోసం చెల్లించడానికి ఉపయోగిస్తారు. ప్రతి పన్ను విధించదగిన సంస్థ ప్రభుత్వానికి తన బకాయిలను చెల్లిస్తుందని నిర్ధారించుకోవడానికి పన్ను చెల్లింపుదారులు పన్ను మొత్తంతో పాటు ఆదాయపు పన్ను రిటర్న్‌లను (ఐటీఆర్) దాఖలు చేయాలి. అయితే ఐటీఆర్ అంటే ఏమిటి? ఇచ్చిన వ్యవధిలోపు ఒక వ్యక్తి దానిని దాఖలు చేయకపోతే ఏమి అవుతుందో? ఓ సారి తెలుసుకుందాం. ఆదాయపు పన్ను రిటర్న్ లేదా ఐటీఆర్ అనేది ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి మీ స్థూల పన్ను విధించదగిన ఆదాయాన్ని చూపించే ఫారమ్. పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం, తగ్గింపులు, మినహాయింపులు చెల్లించిన పన్నులను అధికారికంగా వెల్లడించడానికి ఈ ఫారమ్‌ను ఉపయోగిస్తారు. ఫలితంగా ఇది ఇచ్చిన ఆర్థిక సంవత్సరానికి మీ నికర ఆదాయ పన్ను బాధ్యతను నిర్ణయిస్తుంది. పన్ను ఆడిట్‌కు బాధ్యత వహించని వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువు తేదీ తదుపరి ఆర్థిక సంవత్సరం జూలై 31గా ఉంటుంది. అయితే ఈ గడువు తేదీలోపు మీ ఐటీఆర్‌ను దాఖలు చేయకపోతే, సెక్షన్ 234 ఎఫ్ కింద మీకు రూ. 5,000 ఆలస్య రుసుము విధించే అవకాశం ఉంటుంది. అయితే మీ వార్షిక ఆదాయం రూ. 5 లక్షల కంటే తక్కువ ఉంటే ఆలస్య ఖర్చులు రూ. 1000 కి పరిమితం చేశారు. సెక్షన్ 234ఏ ప్రకారం, మీరు పన్నులు చెల్లించకపోతే మీరు బకాయి ఉన్న పన్ను మొత్తంపై ప్రతి నెలా 1 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీని మీరు సంబంధిత ఆర్థిక సంవత్సరానికి రిటర్న్ దాఖలు చేసిన రోజు నుండి గడువు తేదీ వరకు లెక్కిస్తారు. రూ. 25,000 దాటిన ఆదాయపు పన్ను బకాయిదారులకు కనీసం 6 నెలలు నుండి 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. రూ. 25,000 కంటే తక్కువ ఉంటే కనీసం మూడు నెలలు, గరిష్టంగా రెండు సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. మీరు గడువు తేదీకి ముందు లేదా గడువు తేదీలోపు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేస్తే మీరు నష్టాలను తదుపరి సంవత్సరాలకు బదిలీ చేయడానికి అనుమతి ఇస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్త పన్ను విధానం కింద ప్రతిపాదిత ఆదాయపు పన్ను స్లాబ్‌లను సవరించారు. రూ. 0- రూ. 4 లక్షలు నిల్ టాక్స్, రూ. 4 లక్షలు నుంచి రూ. 8 లక్షలు 5 శాతం, రూ. 8 లక్షలు నుంచి రూ. 12 లక్షలు 10 శాతం, రూ. 12 లక్షలు నుంచి రూ. 16 లక్షలు 15 శాతం, రూ. 16 లక్షలు నుంచి రూ. 20 లక్షలు 20 శాతం, రూ. 20 లక్షలు నుంచి రూ. 24 లక్షలు 25 శాతం, రూ. 24 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ 30 శాతంగా ఉంది.

## ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారు కేంద్రమైన
# దుబాయ్‌కి గోల్డ్ ఎక్కడి నుంచి వస్తుంది?



దుబాయ్ బంగారం కొనుగోలుకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మీరు గోల్డ్ సౌక్, గోల్డ్ అండ్ డైమండ్ పార్క్, దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బంగారు ఆభరణాలు, బార్‌లను కొనుగోలు చేయవచ్చు. దుబాయ్‌లో బంగారం చౌకగా ఉండటానికి కారణం పన్ను రహిత కొనుగోళ్లు.. దుబాయ్ అద్భుతమైన బంగారు మార్కెట్లు దాని ప్రపంచ ఆర్థిక రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. దుబాయ్‌కి బంగారం విషయంలో అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. దుబాయ్ ఆధారిత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రపంచంలోనే అతిపెద్ద, అతి ముఖ్యమైన భౌతిక బంగారు వ్యాపార కేంద్రాలలో ఒకటిగా ఎదిగింది.

### బంగారు దిగుమతులకు ఆఫ్రికా గుండెకాయ:

దుబాయ్ బంగారు సరఫరాలో ఆఫ్రికా అత్యంత ముఖ్యమైన ప్రాంతం. 2023లో అనేక ఆఫ్రికన్ దేశాలు కి ప్రధాన బంగారు ఎగుమతిదారులుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా మాలి, ఘనా, గినియా, సూడాన్, దక్షిణాఫ్రికా. ఈ దేశాలు బంగారు నిల్వలతో సమృద్ధిగా ఉన్నాయి. మైనింగ్ వాటిలో చాలా వాటికి కీలకమైన ఆర్థిక స్తంభంగా ఉంది. మాలి, గానా వేగంగా విస్తరిస్తున్న మైనింగ్ రంగాలకు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ దేశాలతో బలమైన వాణిజ్య సంబంధాలను ఏర్పర్చుకుంది. బంగారం దిగుమతిని లాజిస్టిక్‌గా సమర్థవంతంగా, వాణిజ్యపరంగా లాభదాయకంగా మార్చింది. గానా నైజీరియా డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సౌత్‌ఆఫ్రికా ఈ దేశాల్లో భారీగా బంగారం తవ్వకాలు జరుగుతాయి. అనధికారిక మార్గాల ద్వారా కూడా బంగారం దుబాయ్‌కి చేరుతుంటుంది. ఇక రష్యా బంగారం ఉత్పత్తిలో ప్రపంచంలో ముందు వరుసలో ఉంది. దుబాయ్‌లోకి ప్రవేశించిన తర్వాత ఈ ఆఫ్రికన్ బంగారంలో ఎక్కువ భాగం భారతదేశం, చైనా వంటి ప్రధాన వినియోగదారు మార్కెట్లకు తిరిగి ఎగుమతి చేస్తుంది. ఆఫ్రికా ప్రాముఖ్యతకు కారణాలు స్పష్టంగా ఉన్నాయి. విస్తారమైన ఖనిజ వనరులు, విస్తరిస్తున్న మైనింగ్ మౌలిక సదుపాయాలు, దుబాయ్ ఆఫ్రికాలోని ఉత్పత్తిదారులకు, ఆసియాలోని వినియోగదారులకు మధ్య కీలకమైన రవాణా కేంద్రంగా పనిచేయడానికి అనుమతించే వ్యూహాత్మక వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ఇంకా దుబాయ్ బంగారం కొనుగోలుకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మీరు గోల్డ్ సౌక్, గోల్డ్ అండ్ డైమండ్ పార్క్, దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బంగారు ఆభరణాలు, బార్‌లను కొనుగోలు చేయవచ్చు. దుబాయ్‌లో బంగారం చౌకగా ఉండటానికి కారణం పన్ను రహిత కొనుగోళ్లు. దిగుమతి సుంకాలు లేకపోవడం, బలమైన బంగారు వాణిజ్య కేంద్రం అని బ్యాంక్‌బజార్ నివేదిస్తుంది.

### టర్కీ, స్విట్జర్లాండ్: శుద్ధి, రవాణా కేంద్రాలు

దుబాయ్ బంగారు పర్యావరణ వ్యవస్థలో టర్కీ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ప్రధానంగా ఉత్పత్తిదారుగా కాదు. ఇది బంగారం శుద్ధి, ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రంగా పనిచేస్తుంది. మధ్య ఆసియా ఆఫ్రికా నుండి దుబాయ్‌కు మళ్లించే ముందు స్వీకరిస్తుంది. 2023లో టర్కీ యుఎఇకి గణనీయమైన బంగారు ఎగుమతిదారుగా ఉంది. ఇది ప్రపంచ బంగారు విలువ సరఫరాలో తూర్పు, పశ్చిమాల మధ్య లాజిస్టికల్, భౌగోళిక రాజకీయ వారధిగా దాని పాత్రను ప్రతిబింబిస్తుంది. టర్కీ బాగా స్థిరపడిన శుద్ధి రంగం, యూరప్, ఆసియా, మధ్యప్రాచ్యాలను కలిపే ప్రవేశ ద్వారంగా దాని భౌగోళిక స్థానం కారణంగా టర్కీతో దుబాయ్ సంబంధాలు బలపడ్డాయి. స్విట్జర్లాండ్ బంగారు ఉత్పత్తికి ప్రసిద్ధి చెందకపోయినా ప్రపంచ రిఫైలింగ్ రంగంలోఆధిపత్యం చెలాయిస్తుంది. ఇది ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన బంగారు శుద్ధి కర్మాగారాలకు నిలయంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా బంగారాన్ని దాని స్వచ్ఛమైన రూపాల్లోకి ప్రాసెస్ చేయడానికి బాధ్యత వహిస్తుంది. దుబాయ్‌కు రవాణా చేయబడిన స్విస్-శుద్ధి చేసిన బంగారంలో ఎక్కువ భాగం ఆభరణాల తయారీ, పెట్టుబడి-గ్రేడ్ బులియన్, పారిశ్రామిక అనువర్తనాలకు సిద్ధంగా ఉంటుంది. ఈ శుద్ధి ప్రక్రియ లోహానికి గణనీయమైన విలువను జోడిస్తుంది. దుబాయ్ హై-ఎండ్ వాణిజ్య, రిటైల్ మార్కెట్లలో స్విస్ బంగారాన్ని ప్రత్యేకంగా ఆకర్షణీయంగా చేస్తుంది. దుబాయ్, స్విట్జర్లాండ్ మధ్య సంబంధం విస్తృత బంగారు సరఫరాలో ఒక ముఖ్యమైన భాగం. ఇది అధిక-నాణ్యత, శుద్ధి చేసిన బంగారం ఎమిరేట్‌లోకి వస్తుంది.

### రష్యా ఆంక్షల మధ్య పెరుగుతున్న బంగారం సరఫరా:

ఇటీవలి సంవత్సరాలలో ఉక్రెయిన్ వివాదం తరువాత పాశ్చాత్య ఆంక్షలకు రష్యా దుబాయ్‌కు బంగారం ఎగుమతులను వేగంగా పెంచింది. యూరప్, ఉత్తర అమెరికాలోని సాంప్రదాయ మార్కెట్లకు లిమిటెడ్ యాక్సెస్‌తో రష్యా తూర్పు వైపు తిరిగింది. వాణిజ్య మార్గాల ద్వారా వెళ్ళే రష్యన్ బంగారం పెరుగుతున్న పరిమాణం భౌగోళిక రాజకీయ పునర్వ్యవస్థీకరణలు ప్రపంచ బంగారు వాణిజ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో వివరిస్తుంది.

### వాణిజ్య ఒప్పందాలు, కొత్త కారిడార్లు:

వాణిజ్య ఒప్పందాలు కూడా పెద్ద పాత్ర పోషించాయి. భారతదేశంతో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఆధారిత బంగారంపై సుంకాలను తగ్గించడానికి అనుమతిస్తుంది. భారతదేశం ఇప్పుడు నుండి 160 టన్నుల వరకు బంగారాన్ని సరైన ధరలకు దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఉంది. ఇంతలో బ్రిక్స్ దేశాల పెరుగుదల ముఖ్యంగా సౌదీ అరేబియా వంటి కొత్త దేశాలతో అంటే ప్రపంచ బంగారు వ్యాపారం సాంప్రదాయ పాశ్చాత్య కేంద్రాలను దాటవేసే కొత్త కారిడార్లను ఏర్పరుస్తుంది. స్విట్జర్లాండ్‌లో బంగారాన్ని శుద్ధి చేసి, దుబాయ్‌కి ఎగుమతి చేస్తారు. ఇది రిఫైనింగ్ హబ్‌గా పేరొందింది. ఇంగ్లాండ్ / యూకే లండన్ గోల్డ్ మార్కెట్ ద్వారా శుద్ధి చేసిన బంగారం పంపిణీ చేస్తారు. దుబాయ్‌కు ఇంత బంగారం ఎందుకు వస్తుంది? తక్కువ రెగ్యులేషన్ సులభమైన దిగుమతి విధానాలు నగదు లావాదేవీలకు అనుకూలత వెయ్యికంటే ఎక్కువ బంగారు వ్యాపార సంస్థలు ధరల లోటుపాట్లు లేకపోవడం

# మీరు రైలు లేదా కోచ్‌ను బుక్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇలా చేయండి



రైలు బోగిని ఎప్పుడు పడితే అప్పుడు బుక్ చేసుకోవడానికి కుదరదు. మీ ప్రయాణ తేదీకి 6 నెలలు ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు నెలరోజుల ముందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అయితే రైలు బోగి బుక్ చేసుకునే సమయంలో.. చాలా మంది వివాహాలు, ఇతర టూర్లకు వెళ్లే ముందు అందరికి కలిసి ఒకే వాహనం మాట్లాడుకుని వెళ్తారు. అందరు ఒకే గ్రూపుగా ప్రయాణం చేయడం వల్ల ఒకే వాహనం అద్దెకు తీసుకుని వెళ్తుంటారు. ఇక రైలు ప్రయాణం విషయానికొస్తే కొందరు గ్రూప్‌గా వెళ్లినా విడివిడిగా రైలు టికెట్ బుకింగ్ చేసుకుని వెళ్తారు. ఇలా విడివిడిగా టికెట్స్ బుకింగ్ చేసుకోవడం వల్ల అందరికి ఒకే బోగిలో సీటు వచ్చే అవకాశం ఉండదు. ఒక్కోచోట సీటు రిజర్వ్ అవుతాయి. కానీ గ్రూప్‌గా కలిసి టికెట్లు బుక్ చేసుకుని అందరికి ఒకే బోగిలో సీటు దొరిగే అవకాశాలు ఉంటాయి. లేదా రైలు బోగిని మొత్తం బుక్ చేసుకుంటే మరి మంచిది. మరి చాలా మంది ఉంటే ఒకేసారి బోగిని బుక్ చేసుకోవడం తెలియకపోవచ్చు. గ్రూప్ టికెట్ బుకింగ్ ఎలా బుక్ చేసుకోవాలో, దాని నియమ నిబంధనలు ఏంటో తెలుసుకుందాం..

### గ్రూప్ టికెట్ బుకింగ్ ఇలా?

ముందుగా మీరు వెబ్ సైట్‌కి వెళ్లాలి. అక్కడ మీ యూజర్ నేమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావాల్సి ఉంటుంది. అందులో మీరు మొత్తం రైలును బుక్ చేసుకోవాలనుకుంటున్నారో లేదా కోచ్ ను బుక్ చేసుకోవాలనుకుంటున్నారో అనే ఆప్షన్ కనిపిస్తుంది. అక్కడ మీ అవసరాన్ని బట్టి ఎంచుకోండి. అలాగే ప్రయాణ తేదీ? ఏ స్టేషన్‌లో ఎక్కాలని అనుకుంటున్నారు? ఏ స్టేషన్‌లో దిగాలనుకుంటున్నారో ఆప్షన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. అలాగే ప్రయాణికుల సంఖ్యను నమోదు చేయాల్సి ఉంటుంది. ఏసీ కోచ్ కావాలా నాన్ ఏసీ కోచ్ కావాలో కూడా ఎంపిక చేసుకోవాలి. తర్వాత రిఫరెన్స్ నెంబర్ కనిపిస్తుంది. దాని సాయంతో ఆరు రోజుల్లోపు రిజిస్ట్రేషన్ మొత్తాన్ని చెల్లించాలి. చెల్లింపు పూర్తయ్యాక మీ బుకింగ్ నిర్ధారిస్తూ ఒక ఎఫ్‌టీఆర్ నెంబర్ వస్తుంది. అప్పుడు మీ బుకింగ్ కన్ఫర్మ్ అయినట్లు మెసేజ్ వస్తుంది.

### ఎంత చెల్లించాలి?

ఏడు రోజుల టూర్ కోసం మీరు ఒక కోచ్‌ను బుక్ చేసుకుంటే రిజిస్ట్రేషన్‌కు 50,000 ఖర్చు పెట్టాలి. అలాగే 18 కోచులు ఉన్న మొత్తం రైలునో బుకింగ్ బుక్ చేసుకోవాలంటే వారం రోజులకు దాదాపు రూ.9 లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రైలు కోచ్‌లు 18కి మించి ఉంటే ఒక్కొక్క కోచ్ కు 50 వేల రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. 18 కంటే తక్కువ కోచ్ లు ఉన్న రైలు బోగిని ఎంచుకుంటే కూడా దానికి రూ.9 లక్షల వరకు కట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రూప్ టికెట్ బుకింగ్‌లో భాగంగా 50 నుండి 100 మంది వరకే %×=జుజ% అనుమతి ఇస్తుంది. దీనికి తగిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అయితే ఇంకో విషయం ఏంటంటే రైలు బోగిని ఎప్పుడు పడితే అప్పుడు బుక్ చేసుకోవడానికి కుదరదు. మీ ప్రయాణ తేదీకి 6 నెలలు ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు నెలరోజుల ముందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అయితే రైలు బోగి బుక్ చేసుకునే సమయంలో ఛార్జీలు కూడా మారవచ్చని గమనించండి.

# పొదుపుతో ఉన్నత భవిష్యత్‌కు మలుపు.. విద్యార్థి దశ నుంచి పాటించాల్సిందే..!

పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పొదుపు బాట పట్టాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మెరుగైన ఆర్థిక భవిష్యత్ కోసం కచ్చితంగా ప్రతి ఒక్కరూ వీలైనంత మేరకు పొదుపు చేయాలన సూచిస్తున్నారు. అలాగే విద్యార్థి దశ నుంచే పొదుపు మార్గంలో పయనించాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి దశ నుంచే సొమ్ము ఎలా పొదుపు చేయాలో? ఓ సారి తెలుసుకుందాం. విద్యార్థులకు ఆర్థిక నిర్వహణ అనేది చాలా కష్టతరమైన విషయం. పరిమిత ఆదాయం, స్థిరమైన ఖర్చులు, ఖర్చు చేయాలనే కోరిక వంటి వాటితో పొదుపు చాలా కష్టం అవుతుంది. అయితే ఆన్‌లైన్ సాధనాలు, కొన్ని తెలివైన ఎంపికల సహాయంతో పొదుపు అలవాట్లను పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. విద్యార్థులు తమ ఆన్‌లైన్ పొదుపు ప్రయాణాన్ని ప్రారంభించడానికి తెలిపే చిట్కాలను తెలుసుకుందాం.

### ఇంట్లోనే తినడం

క్రమం తప్పకుండా బయట తినడం వల్ల మీరు అనుకున్న దానికంటే వేగంగా మీ బడ్జెట్ ఖర్చవుతుంది. ఇంట్లో తయారు చేసిన భోజనం ఆరోగ్యకరమైనది మాత్రమే కాదు. చాలా చౌకైనది కూడా. కాబట్టి ఈ విషయాన్ని భోజనాన్ని ప్లాన్ చేసుకోవడానికి, స్మార్ట్‌గా షాపింగ్ చేయడానికి ఉచిత రెసిపీ వెబ్‌సైట్‌లు లేదా యాప్‌లను ఉపయోగించండి. మీరు హాస్టల్ లేదా పీజీలో నివసిస్తున్నప్పటికీ మీరే భోజనం వండుకుంటే మీ నెలవారీ ఖర్చులో పెద్ద తేడాను గమనించవచ్చు.

### బడ్జెట్

మీరు పొదుపు చేసే ముందు, మీ డబ్బు ఎక్కడికి పోతుందో తెలుసుకోవాలి. మీ ఆదాయం (భత్యం, పార్ట్-టైమ్ ఉద్యోగం, మొదలైనవి), ఖర్చులను (అద్దె, ఆహారం, ప్రయాణం, వినోదం) జాబితా చేయాలి. మీ ఖర్చులను ట్రాక్ చేయడానికి గూగుల్ షీట్‌లు లేదా ఇతర యాప్‌ల వంటి సాధనాలను ఉపయోగించాలి. మీ అలవాట్లను తెలుసుకున్న తర్వాత అధిక ఖర్చును నివారించడానికి నెలవారీ పరిమితులను సెట్ చేసుకోవాలి.

### పొదుపు ఖాతా

విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పొదుపు ఖాతాను ఎంచుకోండి. చాలా బ్యాంకులు హిడెన్ చార్జెస్ లేకుండా ఆన్‌లైన్ జీరో-బ్యాలెన్స్ ఖాతాలను అందిస్తున్నాయి. కొన్ని మీ బ్యాలెన్స్‌పై వడ్డీని కూడా ఇస్తాయి. ప్రత్యేక ఖాతాను కలిగి ఉండటం వల్ల మీరు ఖర్చు చేయకుండా పొదుపు చేయడానికి ప్రోత్సహిస్తారు. అత్యవసర పరిస్థితులకు లేదా భవిష్యత్తు అవసరాలకు ఆర్థిక పరిపుష్టిని నిర్మించడంలో సహాయపడుతుంది.

### బడ్జెటింగ్ యాప్‌లు

సాంకేతికత మీరు ట్రాక్‌లో ఉండటానికి సహాయపడుతుంది. బడ్జెటింగ్ యాప్‌లు మీ ఖర్చులను వర్గీకరించడానికి, ఖర్చులను ట్రాక్ చేయడానికి, మీరు ఎక్కడ తగ్గించుకోవచ్చో చూపించడానికి సహాయపడతాయి. కొన్ని యాప్‌లు పొదుపు లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, అలాగే మీ బడ్జెట్‌ను అదుపులో ఉంచడానికి రిమైండర్‌లను పంపడానికి కూడా మిమ్మల్ని అనుమతిస్తాయి.

### పొదుపులను ఆటోమేట్ చేయడం

పొదుపు ఆటోమెటిక్‌గా జరిగినప్పుడు సులభం అవుతుంది. ప్రతి వారం లేదా నెలకు మీ ప్రధాన ఖాతా నుంచి మీ పొదుపు ఖాతాకు ఆటో-బదిలీని సెటప్ చేయాలి. ఒకేసారి రూ. 100 అయినప్పటికీ అది కాలక్రమేణా పెరుగుతుంది. దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేకుండా స్థిరంగా ఉండడానికి ఆటోమేషన్ మీకు సహాయపడుతుంది.




### తగ్గింపుల ప్రయోజనాలు

విద్యార్థిగా ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అనేక వెబ్‌సైట్‌లు, యాప్‌లు స్ట్రీమింగ్ సేవలు, సాఫ్ట్‌వేర్, దుస్తులు, ఆహార డెలివరీ మరియు మరిన్నింటిపై విద్యార్థుల డిస్కౌంట్‌లను అందిస్తాయి. మీరు చెల్లించే ముందు బ్రాండ్‌కు విద్యార్థి ఆఫర్ ఉందో లేదో ఎల్లప్పుడూ తనిఖీ చేయడం ఉత్తమం.

# 23 సార్లు చెంప దెబ్బలు కొట్టా!



మెగాస్టార్ చిరంజీవి - రాధికాలది ప్రత్యేకమైన జోడీ. ఇద్దరు కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. వ్యక్తిగతంగానూ మంచి స్నేహితులు. తాజాగా రాధిక కెరీర్ ప్రారంభంలో చోటు చేసుకున్న ఓ ఆసక్తికర సంఘటనను గుర్తు చేసు కున్నారు. -న్యాయం కావాలి- సినిమా షూటింగ్ సమయంలో ఓ సన్నివేశం కోసం రాధిక చిరంజీవిని ఏకంగా 23 సార్లు చెంపదెబ్బలు కొట్టాల్సి వచ్చిందన్నారు. ఆ సన్నివేశం వివరాల్లోకి వెళ్తే కథా పరంగా రాధిక పాత్ర చిరంజీవిని కొట్టాల్సి ఉంటుంది. అయితే ఆ సీన్ పర్ఫెక్ట్‌గా రావాలని దర్శకుడు పదే పదే రీటేక్‌లు తీసుకున్నారట. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్ దాంతో రాధిక దాదాపు 23 సార్లు చిరంజీవి చెంపపై కొట్టారు. ఆ దెబ్బల ధాటికి మెగాస్టార్ చెంపలు ఎర్రబడిపో యాయట. అనంతరం షూటింగ్ విరామ సమయంలో చిరంజీవి దగ్గరకు వెళ్లి రాధిక క్షమాపణలు కూడా కోరారని తెలిపారు. వృత్తి పట్ల చిరంజీవికి ఉన్న అంకితభావం అప్పట్లోనే అందరినీ ఆశ్చర్యపరిచేదని కొనియాడారు. చిరంజీవి ఎంతటి అగ్ర నటులైనా? తోటి నటీనటులతో ఎంతో సరదాగా ఉంటారని వెల్లడించారు. షూటింగ్ సమయంలో జరిగిన ఇలాంటి కష్టమైన అనుభవాలను కూడా చిరంజీవి ఎంతో హుందాగా స్వీకరించే వారన్నారు. 23 సార్లు కొట్టినా కోపం తెచ్చుకోలేదు. సీన్ బాగా రావాలని ప్రోత్సహించారని రాధిక చెప్పుకొచ్చారు. ఈ ఘటన జరిగిన నాటి నుండి నేటి వరకు ఇద్దరి మధ్య స్నేహం మరింత బలపడింది తప్ప ఏనాడూ తగ్గలేదన్నారు. నటనలోనే కాదు. వంట గదిలో కూడా చిరంజీవి అద్భుతాలు చేస్తారని రాధిక మరో ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. చిరంజీవి దోశెలు వేయడంలో నిజంగానే మాస్టర్ అని ప్రశం సించారు. షూటింగ్ విరామాల్లో లేదా సెలబ్రిటీ గెట్-టుగెదర్‌లలో చిరంజీవి స్వయంగా దోశెలు వేసి అందరికీ వడ్డిస్తారన్నారు. ఆయన వేసే దోశెల రుచి మరెక్కడా దొరకదని సంతోషంగా వ్యక్తం చేసారు. మెగాస్టార్ కు వంట చేయడం అంటే ఆసక్తే. ముఖ్యంగా ఆయన స్వయంగా కనిపెట్టిన -చిరంజీవి దోశె-కు ఇండస్ట్రీలో చాలా మంది అభిమానులు ఉన్నారు. అప్పుడప్పుడు చిరంజీవి తనకు బాగా కావాల్సిన స్నేహితులకు స్పెషల్ దోశెను తినిపిస్తుంటారు. ఒక నటుడిగా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న చిరంజీవి ఆప్యాయతతో తోటి నటులను కూడా మెప్పించడం మెగాస్టార్ గొప్పతనానికి నిదర్శనం. వెండితెరపై చూసే గ్లామర్ వెనుక నటీనటులు పడే కష్టం వారు పంచుకునే అనుబంధాలు ఎంతో విలువైనవి. ప్రస్తుతం చిరంజీవి హీరోగా బాబి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అలాగే -విశ్వంభర- షూటింగ్ కూడా పూర్తి చేసారు. కానీ రిలీజ్ డేట్ మాత్రం ఇంకా ప్రకటించలేదు.

# హీరోల డూప్స్, ఫేస్ స్వాప్.. జేడీ చక్రవర్తి ఉద్దేశం ఏంటి?



**ఆ విషయాలు దర్శకులకు, నిర్మాతలకు, మొత్తం ఇండస్ట్రీకి తెలియవా అనే ప్రశ్నను కూడా ఆయన లేవనెత్తారు.**

టాలీవుడ్ లో టెక్నాలజీ వినియోగం, హీరోల పనితీరుపై నటుడు, దర్శకుడు జేడీ చక్రవర్తి లేటెస్ట్ గా చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సినిమా షూటింగ్స్ లో డూపులు, ఫేస్ స్వాప్ లు, వీఎఫ్ఎక్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో జరుగుతున్న వాస్తవాలు స్పష్టంగా చెప్పినట్లుగా కొంతమంది నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జేడీ చక్రవర్తి, కొంతమంది హీరోలు షూటింగ్ కు పూర్తి స్థాయిలో హాజరుకాకపోయినా, క్లోజ్ అప్ షాట్లు, డూపులు, ఫేస్ స్వాప్ టెక్నాలజీ సహాయంతో సినిమాలను పూర్తి చేస్తున్నారని అన్నారు. ఆ విషయాలు దర్శకులకు, నిర్మాతలకు, మొత్తం ఇండస్ట్రీకి తెలియవా అనే ప్రశ్నను కూడా ఆయన లేవనెత్తారు. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్ అయితే ఇలాంటి పరిస్థితుల్లో కూడా వాళ్లతో ఎందుకు సినిమాలు చేస్తున్నారు అంటే, ఒకటే కారణం.. అది సదరు హీరోకు ఉన్న మార్కెట్ అని స్పష్టం చేశారు. 'ఒక హీరోకి మార్కెట్ ఉంటే నిర్మాతలు డబ్బు పెట్టడానికి వెనుకాడరు. వాళ్లకు లాభం వస్తుందనే నమ్మకం ఉంటుంది. కాబట్టి షూటింగ్ ఎలా జరిగింది ఎవరు ఎంత పనిచేశారు? అనే విషయాల కంటే చివరికి సినిమా ఎంత కలెక్షన్లు తెచ్చింది అనేది ముఖ్యం' అని జేడీ చక్రవర్తి తెలిపారు. ప్రేక్షకుల దృష్టిలో కూడా ఆ విషయాలు పెద్దగా ప్రభావం చూపవని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఆడియన్స్ చాలా సింపుల్. వారికి సినిమా కంటెంట్ నచ్చితే చూస్తారు, లేదంటే వదిలేస్తారు. ఎవరు డూప్ వేశారు, ఎక్కడ ఫేస్ స్వాప్ చేశారు, గెడ్డం దగ్గర వీఎఫ్ఎక్స్ వాడారు అనే విషయాలు వాళ్లు పెద్దగా పట్టించుకోరు' అని చెప్పారు. ఇప్పటికే కొన్ని సినిమాల ప్రమోషన్స్ లో నిర్మాతలు, దర్శకులు పలు విషయాలు చెబుతుంటారని అన్నారు. సినిమాకి ఆరు నెలలు వీఎఫ్ఎక్స్ పని చేశామని, ఇంత ఖర్చు పెట్టామని చెప్పడం సాధారణంగా మారిందని ఆయన గుర్తుచేశారు. అంటే టెక్నాలజీ వినియోగం గురించి వాళ్లే ఓపెన్ గా చెబుతున్నారని, అందులో దాచి పెట్టే అంశం ఏమీ లేదని తెలిపారు. ప్రస్తుతం జేడీ చక్రవర్తి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది ఆయన కామెంట్స్ కు మద్దతు ఇస్తున్నారు. ఇండస్ట్రీలో జరుగుతున్న వాస్తవాలు ధైర్యంగా చెప్పారని మరికొందరు అంటుంటే, ఇంకొందరు మాత్రం హీరోలపై ఆ విధంగా కామెంట్స్ చేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా జేడీ చక్రవర్తి కామెంట్స్ సినిమా ప్రొడక్షన్ లో మార్పులు, టెక్నాలజీపై ఆధారపడుతున్న విధానాలు, అలాగే ప్రేక్షకుల టేస్ట్.. మరోసారి చర్చకు దారితీశాయి. ఏదేమైనా కంటెంట్ స్ట్రాంగ్ గా ఉంటే ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారనే విషయాన్ని జేడీ చక్రవర్తి మరోసారి స్పష్టం చేసినట్లు అర్థమవుతోంది.



# ముహూర్తం రెడీ.. విజయ్ 'జన నాయగన్' రిలీజ్ డేట్!

**ఇక ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత మారుతారని మధ్యలో రూమర్స్ వచ్చినా, అవేవీ నిజం కాదని తేలిపోయింది.**

తమిళ స్టార్ హీరో విజయ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'జన నాయగన్' విడుదలకు ముహూర్తం కుదిరింది. సెన్సార్ చిక్కులు దాటుకుని, రివైజింగ్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మే 8న ఈ సినిమా థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమైంది. రాజకీయ సమీకరణాల మధ్య కాస్త ఆలస్యమైనా, ఎట్టకేలకు లైన్ క్లియర్ అవ్వడంతో తలపతి అభిమానులు సంబరాలు మొదలుపెట్టారు. మే 4 ఎన్నికల ఫలితాల తర్వాత వచ్చే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి. ఆ విశేషాలు చూద్దాం.. ఎట్టకేలకు వీడిన సెన్సార్ చిక్కులు: గత నాలుగు నెలలుగా 'జన నాయగన్' సినిమా విడుదల కోసం తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజకీయ కారణాలు, సెన్సార్ అభ్యంతరాల వల్ల వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీకి ఎట్టకేలకు లైన్ క్లియర్ అయ్యింది. రివైజింగ్ కమిటీ సూచించిన కట్స్ మరియు మ్యూట్స్‌కు దర్శక నిర్మాతలు అంగీకరించడంతో, సెన్సార్ సర్టిఫికెట్ ఇవాళో రేపో చేతికి అందనుంది. దీంతో మే 8న గ్రాండ్ రిలీజ్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఫలితం ఏదైనా ఫ్యాన్స్ జోష్ తగ్గదు: మే 4న తమిళనాడు ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ఒకవేళ విజయ్ పెట్టిన టీవీకే పార్టీ మంచి ఫలితాలు సాధిస్తే, 'జన నాయగన్' విజయోత్సవం రెట్టింపు అవుతుంది. ఫలితాలు ఎలా ఉన్నా, వెండితెరపై తమ అభిమాన హీరోని చూడటానికి ఫ్యాన్స్ సిద్ధంగా ఉన్నారు. అయితే సమయం తక్కువగా ఉండటంతో భారీ ఈవెంట్లు చేసే అవకాశం లేకపోయినా, థియేటర్ల దగ్గర మాత్రం కోలాహలం ఖాయంగా కనిపిస్తోంది. బ్యానర్ మార్పు లేనట్టే: ఇక ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత మారుతారని మధ్యలో రూమర్స్ వచ్చినా, అవేవీ నిజం కాదని తేలిపోయింది. ఒకవేళ మే 8న విడుదల కుదరకపోతే మే చివరి వారంలో కానీ, లేదా జూన్ 4న కానీ రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు. ఎందుకంటే జూన్ 4న రావాల్సిన 'టాక్సిక్' మూవీ వాయిదా పడటంతో ఆ డేట్ ఖాళీగా ఉంది. ఏదేమైనా మే 8నే ఫిక్స్ అని చెన్నై వర్గాల సమాచారం. మన దగ్గర మేజిక్ చేస్తుందా?: తమిళంలో ఈ సినిమాపై విపరీతమైన క్రేజ్ ఉన్నప్పటికీ, తెలుగులో మాత్రం కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఇది బాలకృష్ణ హిట్ సినిమా 'భగవంత్ కేసరి'కి రీమేక్ అని ప్రచారం జరుగుతోంది. ఆల్రెడీ మనవాళ్లు చూసిన కథ కావడం వల్ల తెలుగు ఆడియన్స్ ఏ మేరకు ఆదరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో ఉన్నారు. భారీ ఓటీటీ డీల్స్ చేజారడం, కొన్ని సీన్లు లీక్ అవ్వడం వంటి సమస్యలు ఎదురైనా.. విజయ్ క్రేజ్ ముందు అవేవీ నిలబడవని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో, మే 8న బాక్సాఫీస్ వద్ద 'జన నాయగన్' సునామీ మొదలవ్వబోతోంది. మరి ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామా విజయ్‌కు ఎలాంటి సక్సెస్ అందిస్తుందో వేచి చూడాలి!

# కావాల్సినంత టాలెంట్.. మరి పోలిశెట్టి ఎందుకిలా?



టాలీవుడ్ లో కంటెంట్ బేస్డ్ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోల్లో నవీన్ పోలిశెట్టి ఒకరు. తనదైన కామెడీ, టైమింగ్, నేచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకుంటూ వరుస విజయాలు అందుకుంటున్నా.. ఆయన కెరీర్ కు సంబంధించి 'ఇంత టాలెంట్, స్టామినా ఉన్నప్పటికీ ఎందుకు సినిమాల మధ్య ఇంత గ్యాప్ తీసుకుంటున్నారు?' అనే ఒక ప్రశ్న మాత్రం తరచూ వినిపిస్తోంది. నిజానికి బీటెక్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన నవీన్, యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ తో ఉద్యోగాన్ని వదిలి ముంబైకి వెళ్లడం కెరీర్ లో టర్నింగ్ పాయింట్ అయ్యింది. థియేటర్, స్టాండప్ కామెడీ ద్వారా తన టాలెంట్ పెంచుకుని చిన్న పాత్రలతో సినీ జర్నీ ప్రారంభించారు. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, 1: నేనొక్కడినే సినిమాల్లో కనిపించిన ఆయనకు అసలైన బ్రేక్ ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయతో వచ్చింది. ఆ చిత్రంలో హీరోగా నటించి విమర్శకుల ప్రశంసలతో పాటు మంచి కమర్షియల్ విజయాన్ని అందుకున్నారు. తర్వాత బాలీవుడ్ లో చిచ్చోరే సినిమాలో నటించి అక్కడ కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక జాతి రత్నాలు సినిమా ఆయన కెరీర్ ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ కామెడీ ఎంటర్టైనర్ భారీ హిట్ సాధించి నవీన్ ను స్టార్ హీరోల జాబితాలో నిలబెట్టింది. అనంతరం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. రీసెంట్ గా అనగనగా ఒక రాజు చిత్రం రూ.100 కోట్ల క్లబ్ లో చేరడంతో.. వరుసగా నాలుగు విజయాలతో నవీన్ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఇప్పుడు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నెక్స్ట్ సినిమా చేయనున్నారు. అంతా బాగానే ఉన్నా.. నవీన్ కెరీర్ లో ఒక విషయం ఏమిటంటే.. సినిమాల మధ్య గ్యాప్. సాధారణంగా మిడ్ రేంజ్ బడ్జెట్ సినిమాలు చేసే ఆయన, ఏడాదికి కనీసం రెండు సినిమాలు చేయగల స్టామినా ఉన్నప్పటికీ, ప్రతి ప్రాజెక్ట్ మధ్య ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. దీంతో ఎప్పటికప్పుడు చర్చ జరుగుతూనే ఉంటుంది. దీనికి ప్రధాన కారణం నవీన్ తీసుకునే కథల ఎంపిక అని తెలుస్తోంది. త్వరగా సినిమాలు పూర్తి చేయడం కంటే, కంటెంట్ ఉన్న కథలకే ప్రాధాన్యత ఇస్తారు. స్క్రిప్ట్ కు ఎక్కువ సమయం కేటాయించడం, ప్రతి సీన్ పై దృష్టి పెట్టడం వల్ల ఆలస్యమవుతుంది. ఆయన చేసే సినిమాలు వినూత్న కథలతో ఉండటంతో ప్రీప్రొడక్షన్ కు ఎక్కువ సమయం పడుతోంది. హడావుడిగా సినిమాలు చేయడం కంటే క్వాలిటీపై దృష్టి పెడుతున్నారు. మొత్తానికి పోలిశెట్టి కెరీర్ లో గ్యాప్ ఉన్నా... ప్రతి సినిమా ప్రత్యేకంగా ఉండాలని చూసే ఆయన స్ట్రాటజీనే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కానీ తక్కువ గ్యాప్ తో సినిమాలు చేయాలని ఫ్యాన్స్ మాత్రం కోరుకుంటూనే ఉంటారు. మరి పోలిశెట్టి.. ఫ్యూచర్ లో ఏం చేస్తారో వేచి చూడాలి.



# బ్లాక్ శారీలో సన్నని నడుము.. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్





గ్లామర్ వరల్డ్ లో ఎంతోమంది అప్సరసల నడుమ పోటీని తట్టుకోవడం అంత చిన్న విషయం కాదు. ఇక వారిలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జ్యోతి పూర్వాజ్, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ ట్రాన్స్‌పరెంట్ శారీలో ఆమె కనిపిస్తున్న తీరు చూస్తుంటే, ట్రెడిషనల్ వేర్‌లో కూడా గ్లామర్‌ను ఎలా ఎలివేట్ చేయాలో ఆమెకు బాగా తెలుసనిపిస్తోంది. అతిగా చేయకుండా, కేవలం తన చూపులతోనే కుర్రకారును ఆకట్టుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోల్లో జ్యోతి తన నేచురల్ బ్యూటీని చాలా చక్కగా ప్రజెంట్ చేసింది. విరబోసిన జుట్టు, సింపుల్ మేకప్, మెడపై ఉన్న చిన్న టాటూ ఆమె లుక్‌కు ఒక మోడ్రన్ టచ్ ఇచ్చాయి. ముఖ్యంగా కెమెరా వైపు చూస్తూ ఆమె ఇస్తున్న స్మైల్ ఫోటోలకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. నేటి జనరేషన్ ఫ్యాషన్ ట్రెండ్స్‌ను ఫాలో అవుతూనే, శారీ కట్టులో ఉండే ఆ హుందాతనాన్ని ఎక్కడా తగ్గకుండా చూసుకుంది. డీసెంట్ అప్పీల్‌తోనే గ్లామర్ డోస్ పెంచవచ్చని ఈ క్లిక్స్‌తో నిరూపించింది. జ్యోతి పూర్వాజ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె ప్రయాణం చాలా బలన్స్ గా సాగుతోంది. బుల్లితెరపై నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఆ తర్వాత వెండితెరపై కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తన నటనతో ఆడియన్స్‌ను అలరిస్తోంది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రలు చేయడానికే ఆమె ప్రాధాన్యత ఇస్తోంది. ఇండస్ట్రీలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, తనకంటూ ఒక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడంలో ఆమె సక్సెస్ అయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జ్యోతికి మిలియన్ల కొద్దీ ఫాలోయింగ్ ఉంది. ఆమె షేర్ చేసే ప్రతి ఫోటో కూడా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. నటిగానే కాకుండా ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఆమె ఎదుగుతోంది. ఫిట్‌నెస్ విషయంలో ఆమె తీసుకుంటున్న జాగ్రత్తలు ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. తన లుక్స్‌తో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని చూపిస్తూ ఫ్యాన్స్‌ను థ్రిల్ చేస్తోంది. ముఖ్యంగా యువతలో ఆమెకు ఉన్న క్రేజ్ ఈ మధ్య కాలంలో బాగా పెరిగింది. మరి అమ్మడు ఈ గ్లామర్ తో ఎలాంటి ఆఫర్లు అందుకుంటుందో చూడాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559